# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 240 | మంగళవారం 26 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్



మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి

తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి


మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన

సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు

విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు

రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక

2లో



2లో

# కేసు పంపిస్తాం.. కమీషన్ కొట్టు

కొందరు ఆర్ఎంపీలు, పీఎంపీల తీరిదీ

ఫలానా ఆస్పత్రికి వెళ్లాలని రోగులకు సూచనలు

అక్కడ ఆర్థిక దోపిడీకి గురవుతున్న వైనం

30 శాతం మొత్తం ఆస్పత్రికి పంపించిన వారికే

గతంలో ఫలానా డాక్టర్ దగ్గరకు వెళ్తే ఫలానా వైద్యం అందుతుందని ప్రజలకు ఒకరకమైన నమ్మకం. నేడు ప్రత్యేక వైద్య నిపుణుల పేరుతో కొత్త సంస్కృతి పుట్టుకొచ్చింది. ప్రాథమిక వైద్యం కోసం స్థానికంగా ఉండే ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ల వద్దకు వెళుతుంటే.. వారు ముందస్తు భేరం కుదుర్చుకొని కార్పొరేట్ ఆస్పత్రుల వైద్యుల వద్దకు

## బెట్టింగ్ కట్టడెలా



మారుమూలలకూ ఆన్‌లైన్ యాప్‌ల విజృంభణ

ఏపీలో నిషేధమున్నా ఫలితం అంతంతే

కొన్ని రాష్ట్రాల్లో లీగల్ కావడమే సమస్య

కుటుంబాలను నాశనం చేస్తున్న మహమ్మారి

అప్పులపాలై కొందరు యువత ఆత్మహత్య

కేంద్రం తెచ్చిన చట్టంతో కొత్త ఆశలు

దేశంలో ఇక లీగల్ యాప్‌లూ కనుమరుగు

మరో రూపంలో ముప్పు ఉందంటున్న నిపుణులు

విదేశాల నుంచి టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల్లోకి ఏపీకే ఫైల్స్ ఆపడమెలా? సర్వర్ల ట్రాకింగ్ ఎలా?

ప్రచారమే విరుగుడంటున్న నిపుణులు, పోలీసులు

2లో

## ఏపీ హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు



సుప్రీం కొలీజియం సిఫారసు

రాష్ట్రానికి తిరిగి రానున్న జస్టిస్ రమేశ్,జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

కోల్‌కతా నుంచి జస్టిస్ శుభేందు కూడా

2లో

# మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి

2లో

వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష


అధికారులకు కీలక ఆదేశాలు

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ

ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక

కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం

యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన



రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర?యం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగుమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ది కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

## మీ విజయం ఎందరికో స్ఫూర్తినివ్వాలి



ఉన్నత చదువుల్లోనూ మరింత ప్రతిభ చూపాలి

జాతీయ స్థాయిలో రాణించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సీఎం

ఐఐటీ, నిట్, నీట్‌కు రాష్ట్రం నుంచి 55 మంది ఎంపిక

2లో

ఈ సంఖ్య వచ్చే ఏడాది నాలుగు రెట్లు పెరగాలని ఆకాంక్ష

ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆదేశాలు

## విశాఖ ఉపాధ్యాయినికి జాతీయ అవార్డు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక

ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ విధానంలో వినూత్నంగా బోధన

2లో



## క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో పెద్దపీట



రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

## ఆక్స్ ఫర్డ్ స్థాయిలో ఉస్మానియా వర్సిటీ: సీఎం రేవంత్

12లో



## అరుణ అరాచకం



2లో

# కేసు పంపిస్తాం.. కమీషన్ కొట్టు

పంపిస్తున్నారు. ముందుగానే 'నాకింత' అని బేరం కుదుర్చుకుంటున్నారు. సంబంధిత కార్పొరేట్ ఆస్పత్రులు రోగి వద్ద పిండుకొని తమ వద్దకు పంపిస్తున్న వారికి కమీషన్లు ముట్టజెబుతున్నారు. జిల్లాలో 300కుపైగా ఆస్పత్రులు ఉన్నాయి. దాదాపు చాలా ఆస్పత్రుల్లో ఇలా పీఎంపీలు, ఆర్ఎంపీలు సిఫారసు చేసిన కేసులే వస్తుంటాయి. ఓపీ, ఐపీ, రోగికి ఆస్పత్రికి అయ్యే బిల్లులో 20 నుంచి 30 శాతం కమీషన్ల రూపంలో వెళుతోంది. దీంతో రోగికి అవసరమైన వైద్యం అందించే నిపుణుల వద్దకు కాకుండా కమీషన్లు అందించేవారి వద్దకు పంపి కాసులు దండుకుంటున్నారు. దీంతో ఖర్చు పెరుగుతుండగా.. రోగానికి తగ్గ వైద్యం అందక ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు.

**ఓపీ ధర చూస్తుంటే బీపీ..** కార్పొరేట్ ఆస్పత్రులు, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఓపీ ధరల సూచిక బోర్డులు కనిపించడం లేదు. అటు వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ లేదు. దీంతో ఓపీ ధరను పెంచి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఓపీ టిక్కెట్ ధర రూ.100 లేదా రూ.200 ఉండేది. సామాన్యులకు కొంత అందుబాటులో ఉండేది. కొవిడ్ తరువాత పరిస్థితి మారిపోయింది. రూ.500 వరకూ పెంచేశారు. అత్యవసర విభాగాలకు సంబంధించి ఓపీ అయితే రూ.700 నుంచి గరిష'ంగా రూ.1000 వరకూ పెంచేశారని రోగుల బంధువులు తెలిపారు. సాధారణ ఐసీయూ గది రోజుకు రూ.4000నుంచి రూ.7000 వరకు అద్దె వసూలు చేస్తున్నారు. ఆస్పత్రిలో ఉండే రోగులకు ఉదయం, సాయంత్రం రౌండ్స్‌లో తనిఖీ చేస్తున్నందుకు డాక్టరు ఫీజు రూ.2000 వరకూ వసూలు చేస్తున్నారు. సామాన్యుడు ఏదైన అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరితో ఇల్లు గుల్ల కావాల్సిందే. కొందరు ప్రైవేటు వైద్యులు, ఆస్పత్రుల యాజమాన్యాలు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి.

– ముఖ్యంగా అవుట్ పేషెంట్ (ఓపీ) కార్డుల ధరలు చూస్తే రోగులకు బీపీ వచ్చినంత పని అవుతోంది. జాతీయ వైద్యమండలి నిబంధనలకు నీళ్లొదిలి ఇష్టారీతిన వసూలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు సాయం అవుతారనుకుంటే వారు కమీషన్ల రూపంలో దండుకుంటున్నారు.

**వారం రోజులకు తగ్గిన కాలపరిమితి..** గతంలో అవుట్ పేషెంట్ (ఓపీ) టోకెన్ కాలపరిమితి 15 రోజుల వరకూ ఉండేది. సాధారణంగా వైద్యులు స్వల్పకాలానికి మందులు ఇస్తారు. వాటిని వాడి మరోసారి కలవాలని సూచిస్తారు. అప్పుడు 15 రోజుల్లో రెండోసారి వెళ్లినా ఓపీ ఫీజు వసూలు చేసేవారు కాదు. కానీ ఇప్పుడు వారం రోజుల కాలపరిమితికి మాత్రమే ఓపీ టోకెన్ అందిస్తున్నారు. పది రోజులకు తగ్గట్టు మందులు అందించి వాటిని వాడిన తరువాత మళ్లీ రావాలని సూచిస్తున్నారు. దీంతో ఆ టోకెన్ చెల్లుబాటు కావడం లేదు. మళ్లీ డబ్బులు కట్టి టోకెన్ పొందాల్సి వస్తోంది. దీనిపై రోగి బంధువుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక టోకేన్‌తో రెండుసార్లు వైద్యం అందేదని.. ఇప్పుడు టోకెన్ ధర పెరిగినా.. ఒకసారికి మాత్రమే పరిమితమవుతోంది.

**ల్యాబులు, మందుల షాపుల్లో..** ప్రైవేటు ఆస్పత్రులకు అనుబంధంగా ల్యాబులు, మందుల షాపులు నడుపుతున్నారు. బయట ల్యాబుల్లో వైద్య పరీక్షలకు తక్కువ ధర ఉంటే.. ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎక్కువ ధరలు వసూలు చేస్తున్నారు. బయట ల్యాబులను ఆశ్రయించి రిపోర్టును తీసుకెళ్తే సదరు వైద్యులు దానిని చూడడం లేదు. తిరస్కరించి బయటకు పంపుతున్నారు. ల్యాబుల్లో సైతం ల్యాబ్ టెక్నీషియన్లు ఉండడం లేదు. కచ్చితంగా అక్కడ నిబంధనల మేరకు ల్యాబ్ టెక్నిషియన్, ఓటీ అసిస్టెంట్ వంటి కోర్సులు పూర్తిచేసి అనుభవం ఉన్నవారినే నియమించాలి. కానీ అదెక్కడా అమలుచేస్తున్న దాఖలాలు లేవు. ఇక ఆస్పత్రిలో పనిచేస్తే అన్ ట్రైన్డ్ సిబ్బందితోనే మందుల దుకాణాలను సైతం నడిపిస్తున్నారు. ఇలా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన సగటు రోగిని పిప్పిచేస్తున్నారు. ఆర్థికంగా గుల్ల అయ్యే వరకూ వదలడం లేదు. ఇప్పటికైనా ప్రైవేటు ఆస్పత్రుల దందాపై ద ృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

**ద ృష్టిపెడతాం..** ప్రైవేటు ఆస్పత్రులపై ద ృష్టిపెడతాం. ముఖ్యంగా అవుట్ పేషెంట్ టోకెన్ ధరల నియంత్రణకు క ృషిచేస్తాం. ఆయా ఆస్పత్రుల యాజమాన్యాలతో చర్చించి ధరలు నియంత్రించేలా చేస్తాం. కచ్చితంగా ఆస్పత్రుల యాజమాన్యాలు నోటీస్ బోర్డుల్లో అన్ని వివరాలను ప్రదర్శించాలి. లేకుంటే చర్యలు తప్పవు.

# మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి:

**ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి** ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన** వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

**ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'**

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా – ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివ ృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను స ృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివ ృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు.

దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్

రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సతాలీతాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు** ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం %--% ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అదుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# బెట్టింగ్ కట్టడెలా

ఆన్‌లైన్ బెట్టింగ్.. మాదక ద్రవ్యాల కంటే తీవ్రమైన సమస్యగా మారుతోంది. కంటికి కనిపించని ఈ మహమ్మారి.. నగరాలు, పట్టణాలు దాటి చివరికి మారుమూల గ్రామాలకు సైతం పాకింది. రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్, జూదంపై నిషేధం ఉన్నా కొన్ని ఇతర రాష్ట్రాల్లో చట్టబద్ధం కావడంతో అరికట్టడం సవాల్‌గా మారింది. అక్కడ లీగల్ అయినందున నిర్వాహకులపై చర్యలు తీసుకోలేని పరిస్థితి. దీంతో బెట్టింగ్ మహమ్మారిని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం బెట్టింగ్ యాప్‌ల ఊబి నుంచి యువతను కాపాడుతుందనే ఆశ ఒకవైపు ఉన్నా.. ఊసరవెల్లిలా రూపం మార్చుకుని మరో దారిలో వచ్చే ప్రమాదముందని పోలీసులు అంటున్నారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ద్వారా లీగల్ బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేయవచ్చు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకునే డ్రీమ్ లెవెన్ లాంటి క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు, రమ్మీకి సంబంధించినవి, చిన్న పిల్లల గేమ్‌లలో డబ్బుల లావాదేవీలు ఉన్నటువంటి వాటిని అదుపు చేయవచ్చు. కేంద్ర ప్రభుత్వం వీటికి జియో ఫెన్సింగ్ వేస్తుంది గనుక దేశమంతా ఇవి కనుమరుగవుతాయి. జూదం, బెట్టింగ్‌ను ప్రోత్సహించే గేమ్‌లు నిషేధిత జాబితాలోకి వస్తాయని కొత్త చట్టంలో కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటివరకూ ఒక రాష్ట్రంలో నిషేధించిన యాప్‌లు మరో రాష్ట్రంలో అందుబాటులో ఉండటంతో ఎలాంటి ఫలితం కనిపించేది కాదు. ఇకమీదట ఆ పరిస్థితి ఉండదు. అయితే ఇక ఎదురయ్యే సవాలు విదేశాల నుంచి వస్తుంది. బెట్టింగ్ యాప్‌లకు పుట్టినిల్లు లాంటి మలేసియా, చైనా, ఉక్రెయిన్ వంటి దేశాల నుంచి బెట్టింగ్ నిర్వహించే అవకాశం ఉంది. అక్కడి నుంచి మన దేశంలోని టెలిగ్రామ్ గ్రూపుల్లోకి ఏపీకే ఫైల్స్ ద్వారా లింక్ పంపి డౌన్‌లోడ్ చేసుకోమని ఆఫర్ ఇచ్చే ప్రమాదముందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడ్డ వ్యక్తులు వాటిని డౌన్‌లోడ్ చేసుకునే అవకాశముందని అంటున్నారు. విదేశాల నుంచి సోషల్ మీడియా గ్రూపుల్లోకి లింకులు పంపే యాప్‌లను కట్టడి చేయడం ఎలా? చైనా, మలేసియాలో ఉంటూ ఏపీకే ఫైల్స్ ద్వారా గేలం వేసే వ్యక్తుల్ని ట్రాక్ చేయడం ఎలా? అనే ప్రశ్నలు పోలీసుల నుంచి వస్తున్నాయి. వాటిని కట్టడి చేయాలంటే పెద్దఎత్తున అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని పోలీసు అధికారులు చెబుతున్నారు. మిర్రర్ సర్వర్లు ఉదాహరణకు ఉక్రెయిన్‌లో ఉంటే, లోకేషన్ భారత్‌లో చూపించే వాటికి మూల్ ఖాతాలు ఉండాలి. మూల్ ఖాతాలు లేకపోతే డబ్బులు దారి మళ్లించే అవకాశం ఉండదు. ఎక్కువ కాలం లావాదేవీలు జరపని ఖాతాల వివరాలు బ్యాంకర్ల నుంచి తీసుకుని వారికి కమీషన్ ఆశ చూపించి ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇకపై అనుమానితులకు తమ బ్యాంకు ఖాతా ఆపరేట్ చేసుకునే అవకాశం ఇవ్వరాదని, అటువంటి లావాదేవీలతో జైలుకు వెళ్లాల్సి వస్తుందని ప్రచారం చేయాలని నిపుణులు, పోలీసులు చెబుతున్నారు.

**అంతా ఆన్‌లైన్..** ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు ఒక డొమైన్ కొని వెబ్‌సైట్ డిజైన్ చేయిస్తారు. యాప్ ద్వారా గేలం వేసేందుకు ఇన్‌ఫ్లూయన్సర్లకు అడిగినంత చెల్లిస్తారు. గోప్యంగా కాల్ సెంటర్ నడుపుతారు. చేతిలో ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న వారిని ఎంచుకుంటారు. ఈజీమనీకి ఆశపడే వారిని ఉచ్చులోకి లాగుతారు. మొదట్లో వంద, రెండొందల రూపాయలు బెట్టింగ్ పెట్టే వారికి గెలుపు రుచి చూపిస్తారు. డబ్బు వస్తోందన్న ఆశతో వేల రూపాయలు బెట్టింగ్ ఆడేలా చేస్తారు. తర్వాత మొత్తం లాగేస్తారు.

**తెలుగు రాష్ట్రాల్లో నిషేధం ఉన్నా..** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం నిషేధంలో ఉన్నా మరింత పుంజుకొంటున్నాయి. టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపులు, యూ ట్యూబ్ లింకులు, పైరసీ వెబ్‌సైట్ల ద్వారా ఏపీకే ఫైళ్లు పంపి యువతను ఆకర్షిస్తున్నారు. వీటిలో అత్యధికంగా మోసపూరిత యాప్‌లు, వ్యక్తిగత సమాచారం దోచుకునే మాల్వేర్ అని సైబర్ పోలీసులు చెబుతున్నారు. ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసే సమయంలో యూజర్లు ఎటువంటి అనుమతులు అడిగినా 'అలౌ' నొక్కేస్తున్నారని, ఆ క్షణం నుంచి బ్యాంక్ ఖాతా మొదలుకొని ఫోన్ కాంటాక్టులు, ఫొటోలు అన్నీ స్కామర్ల చేతిలోకి వెళ్లిపోతున్నాయని సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఐపీఎల్ సీజన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ఫిర్యాదులు గణనీయంగా పెరుగుతున్నట్లు ఏపీ పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల గత రెండేళ్లలో ఏపీలో పదుల సంఖ్యలో ఆత్మహత్యలు నమోదయ్యాయి.

**అవగాహన పెరగాలి..** యువత గేమింగ్ యాప్‌లకు అలవాటు పడకుండా అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ పెద్దఎత్తున ప్రచారం చేయిస్తున్నారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. యువత గేమింగ్ యాప్‌ల నుంచి మొదలు పెట్టి ఆన్‌లైన్ బెట్టింగ్ వైపు మళ్లుతున్నారని చెప్పారు. 'మొదట వంద రూపాయలతో ప్రారంభించి తర్వాత ఆ మొత్తం వేలల్లోకి చేరుతోంది. తక్కువ మొత్తం బెట్టింగ్ పెట్టినప్పుడు డబ్బులు వస్తాయి. తర్వాత ఆశపడి ఎక్కువ మొత్తం అప్పులు చేసి పెడతారు. కొందరు అంతా పోగొట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితిని అరికట్టేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం. యువతలో అవగాహన తీసుకొచ్చేందుకు క ృషి చేశాం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం సమాజానికి చాలా మంచిది. కాకపోతే దొడ్డిదారిన మళ్లీ వచ్చే యాప్‌లను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుంది. బాధ్యత గల ప్రతి ఒక్కరి సహకారం కావాలి. టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేసి సమాచారం ఇస్తే పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది' అని జగదీశ్ అన్నారు.




## ఏపీ హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు

ఏపీ హైకోర్టుకు మరో ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. దేశవ్యాప్తంగా 14 మంది హైకోర్టు న్యాయమూర్తుల బదిలీకి సంబంధించి సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేత ృత్వంలో సోమవారం భేటీ అయిన కొలీజియం ఈ నిర?యం తీసుకుంది. గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దోనాది రమేశ్, కోల్‌కతా హైకోర్టు నుంచి జస్టిస్ శుభేందు సమంతను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫారసు చేసింది. వీరి బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. కాగా, వీరిలో జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, జస్టిస్ డి. రమేశ్‌లు గతంలో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తులుగా సేవలందించారు.

**ఇద్దరూ తెలుగు వారే** జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్.. స్వగ్రామం విజయనగరం జిల్లా, పార్వతీపురం. ఆయన 1964 మే 21న జన్మించారు. విశాఖపట్నంలోని ఎంవీపీ లా కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించారు. 1988 నుండి 2002 వరకు 14 ఏళ్లపాటు పార్వతీపురం, విజయనగరంలో న్యాయవాదిగా పనిచేశారు. 2002లో జిల్లా సెషన్స్ జడ్జి(గ్రేడ్–2)గా ఎంపికయ్యారు. ఉమ్మడి ఏపీలోని వివిధ కోర్టుల్లో న్యాయాధికారిగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించారు. 2015, జూలై 3 నుంచి 2018, డిసెంబరు 31వరకు ఉమ్మడి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా పనిచేశారు. 2019, జూన్ 12న న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. అమరావతిలో ఏపీ హైకోర్టు ఏర్పాటు చేశాక నియమితులైన మొదటి న్యాయమూర్తి ఆయనే. తర్వాత 2023, నవంబరు 2న గుజరాత్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ డి. రమేశ్.. స్వగ్రామం చిత్తూరు జిల్లా, మదనపల్లిలోని కమ్మపల్లి. 1965, జూన్ 27న జన్మించారు. నెల్లూరు వీఆర్ లా కళాశాలలో న్యాయశాస్త్రం అభ్యసించారు. 1990లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఉమ్మడి హైకోర్టులో 2000–04 వరకు ప్రభుత్వ న్యాయవాదిగా, 2007లో ఏపీ సర్వశిక్ష అభియాన్‌కు స్టాండింగ్ కౌన్సిల్‌గా చేశారు. 2020, జనవరి 13న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023, జూలై 24న అలహాబాద్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు. జస్టిస్ శుభేందు సమంత.. 1971, నవంబరు 25న జన్మించారు. కోల్‌కతా యునివర్సిటీ హజ్రా క్యాంప్‌సలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. తమ్లుక్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. అనంతరం, న్యాయాధికారిగా ఎంపికయ్యారు. పశ్చిమ మిడ్నాపూర్‌లో అదనపు జిల్లా, సెషన్స్ జడ్జిగా పనిచేశారు. సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం జడ్జిగా చేశారు. కోల్‌కతా సిటీ సెషన్స్ కోర్టు చీఫ్ జడ్జిగా పనిచేశారు. 2022, మే 18న హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

## మీ విజయం ఎందరికో స్ఫూర్తినివ్వాలి

వజ్రమైనా సానబెడితేనే దాని విలువ తెలుస్తుందని.. అలాగే మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అదుతేలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లలో సాధించిన విజయాలే అందుకు నిదర్శనమని చెప్పారు. వీళ్ల విజయం ఎందరికో సూార్తేనివ్వాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో సత్తాచాటి.. ఐఐటీ, నిట్, నీట్‌లలో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులతో మాట్లాడిన చంద్రబాబు... ఉన్నత చదువుల్లోనూ మరింత ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మెమొంటోలతోపాటు ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.లక్ష చొప్పున చెక్ అందించారు. సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

**ఈ ఏడాది కొత్తగా 7 కోచింగ్ సెంటర్లు** ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీ–నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే ఈ సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలని అన్నారు. మన విద్యార్థుల్లో ప్రతిభకు కొదవ లేదని, వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీపడే సత్తా వారిలో ఉందని చెప్పారు. అందుకు ఈ 55 మంది విద్యార్థులే నిదర్శనమన్నారు. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాది నాలుగు రెట్లు పెరగాలన్నారు. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న విద్యాసంస్థలకు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో సూార్తే నింపాలని సూచించారు.

**356 మందికి శిక్షణ...55 మంది ఎంపిక...** కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ–నీట్ సెంటర్లలో ఈ 55 మంది కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు. ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది అర్హత సాధించారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎసలో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. బీడీఎసలో మరో 14 మందికి, జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది.

## విశాఖ ఉపాధ్యాయినికి జాతీయ అవార్డు

పాఠాలు ప్రతి టీచరూ చెబుతారు. కానీ, విద్యార్థుల మనసుకు హత్తుకునేలా, వారిలో జిజ్ఞాసను మరింత పెంచేలా వినూత్న విధానాలు అవలంభించి బోధించే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో విశాఖపట్నానికి చెందిన మాదాబత్తుల తిరుమల శ్రీదేవి ఒకరు. ఒత్తిడి రహిత విధానాలు, వినూత్న ఆలోచనలను కలగలిపి సరికొత్త పంథాను ఎంచుకుని విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారు. 'చదువుకునేందుకు రండి– దేశ సేవకు వెళ్లండి' అనే థీమ్‌తో విద్యార్థి దశ నుంచే దేశానికి సేవ చేయాలన్న సూార్తేని నింపుతున్న నిబద్ధతే.. ఆమెను 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ' అవార్డుకు ఎంపిక చేసింది. టీచర్లు కలలుగనే జాతీయఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను కేంద్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ ఏడాది మొత్తం 45 మంది గురువులను ఈ అవార్డులకు ఎంపిక చేయగా, ఆ జాబితాలో ఏపీ నుంచి ఒకే ఒక్కరు చోటు దక్కించుకున్నారు. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలోని పండిట్ నెహ్రూ జీవీఎంసీ మునిసిపల్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలిగా(బయాలజీ టీచర్) పని చేస్తున్న మాదాబత్తుల తిరుమల శ్రీదేవి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ టీచింగ్, లెర్నింగ్ విధానంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఆమె సెప్టెంబరు 5న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందుకోనున్నారు. అవార్డు కింద ప్రశంసాపత్రం, రూ.50 వేల నగదును అందిస్తారు.

**స్కూల్ అసిస్టెంట్‌గా మొదలై..** విశాఖపట్నం జిల్లాలోని తగరపువలస ప్రాంతానికి చెందిన తిరుమల శ్రీదేవి 2001లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉపాధ్యాయ వ ృత్తిని ప్రారంభించారు. ఆర్ట్ ఇంటిగ్రేటెడ్ టీచింగ్, లెర్నింగ్ విధానంలో విద్యార్థుల్లోని స ృజనాత్మకతను వెలికితీసి, చదువు పట్ల ఆసక్తి పెంచుతారు. విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకువెళ్లి ప్రాజెక్టులు చేయిస్తారు.

**సరికొత్త థీమ్** 'కమ్ టు లెర్న్–గో టు సర్వ్ ద నేషన్'(చదువుకునేందుకు రండి–దేశ సేవకు వెళ్లండి) థీమ్‌తో సరికొత్త విధానాన్ని శ్రీదేవి రూపొందించారు. ఈ విధానంలో ఐ డు(టీచర్ చేస్తారు), ఉయ్ డు(టీచర్, స్టూడెంట్స్ కలిసి చేస్తారు), యూ డు(పిల్లలు చేస్తారు) అన్న కాన్సెప్ట్‌తో యాక్టివిటీస్‌ను డిజైన్ చేశారు. శ్రీదేవి బోధనా విధానాలపై ఆలిండియా రేడియో.. 'గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్' ప్రమోషన్, 'గూగుల్ ఫర్ ఎడ్యుకేషన్' అనే డాక్యుమెంటరీని రూపొందించారు. 2018లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు.

**బోధన విధానానికి గుర్తింపు** విద్యార్థులకు భిన్నమైన పద్ధతిలో బోధన సాగించాలన్న ఉద్దేశంతో తీసుకువచ్చిన నూతన విధానానికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందంగా ఉంది. ఈ కాన్సెప్ట్ వల్ల విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరగడంతోపాటు చదువు పట్ల ఆసక్తి పెంచగలుగుతున్నా. ప్రాక్టికల్ నాలెడ్జ్, నాలెడ్జ్ బేస్డ్ లెర్నింగ్‌కు ఈ విధానం వారధిగా నిలుస్తుంది. ప్రస్తుతం తరగతిలో టాకింగ్ రోబో ఉంది. ఇది విద్యార్థుల మాదిరిగా మాట్లాడుతూ వారిలో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. నేర్చుకున్న ప్రతి అంశాన్నీ దేశానికి సేవ చేసేందుకు ఉపయోగించాలన్నది నా ఉద్దేశం. నా మోటో కూడా అదే.

## అరుణ అరాచకం

**సూళ్లూరుపేటలో కిరాయి హత్య**

**తండ్రి హత్యకు సుపారీ ఇచ్చిన ఓ వ్యక్తి**

**నాడు సహజ మరణం ఖాతాలోకి**

**నేడు.. అరుణ మొబైల్‌లో తేలిన నిజం**

**మరొకరి ఆత్మహత్యకూ కారణమైన ముఠా**

**మాజీ ఎమ్మెల్యే కిలివేటితో కిలేడీ బంధం**

**ఆయన తరఫున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ**

**ఆమె ఎన్నికల ఏజెంటుగా వైసీపీ ఎంపీపీ**

పోలీసు అధికారులనే ఒక ఆటాడించిన, ఐఏఎస్ అధికారులనూ గుప్పిట పట్టిన, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయిన కిలేడీ నిడిగుంట అరుణ 'కిరాయి హత్యల' చరిత్ర బయటపడుతోంది. ఆమె మొబైల్ ఫోన్‌లో కాల్‌డేటా తీగలాగితే... మొత్తం నేరాల డొంక కదులుతోంది. అప్పుడెప్పుడో 'సహజ మరణం'గా భావించిన ఒక వ్యక్తిని అరుణ గ్యాంగ్ చంపించినట్లుగా తేలింది. రౌడీషీటర్ అవిలేలి శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించడానికి పైస్థాయిలో పైరవీలు నడిపిన అరుణను ఇటీవల నెల్లూరు పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

# 96 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా విన్నారు. ప్రజల నుంచి మొత్తం 96 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ఫిర్యాదుల్లో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేసిన కేసులు, భూమి, ఆస్తి వివాదాలు, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, దారి సమస్యలు ఉన్నాయి. ఇందులో కొన్ని ముఖ్యమైన ఫిర్యాదులు: మురళీమోహన్ (కర్నూలు): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నందికొట్కూరుకు చెందిన తస్లీమా, కర్నూలుకు చెందిన సాధిక్ కలిసి ఆరుగురి నుంచి రూ. 30 లక్షలు తీసుకొని మోసం చేశారని దివ్యాంగుడైన మురళీమోహన్ ఫిర్యాదు చేశారు. వెంకటరమణ కాలనీకి చెందిన మహిళ (కర్నూలు): ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో తన కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తామని లక్ష్మణ్ బాబు, సూర్య మాధవ రావులు రూ. 6.50 లక్షలు తీసుకొని మోసం చేశారని ఒక మహిళ ఫిర్యాదు చేశారు. హెడ్ మాస్టర్, టీచర్లు (ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హైస్కూల్): గతంలో పనిచేసిన టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులను రెచ్చగొట్టి, ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లపై ఆరోపణలు చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని హెడ్ మాస్టర్, అధ్యాపక సిబ్బంది ఫిర్యాదు చేశారు. వెంకటేష్ (మద్దికెర): కళ్ళు కనబడక, భార్య చనిపోయిన తనను, కంటి ఆపరేషన్ చేయిస్తామని నమ్మించి రిజిస్టర్ ఆఫీసుకు తీసుకెళ్లి ఆస్తి రాయించుకున్నారని, ఆ తర్వాత కొట్టి బంగారం, డబ్బులు తీసుకున్నారని తన తమ్ముడి భార్య అరుణపై వెంకటేష్ ఫిర్యాదు చేశారు. నారాయణమ్మ (బంటన్ హాల్ గ్రామం): చనిపోయిన తన కుమారుడి 20 ఎకరాల ఆస్తిని ఆక్రమించుకోవడానికి కొందరు వ్యక్తులు ఫోర్జరీ సంతకాలతో అగ్రిమెంట్ చేయించుకుని మోసాలకు పాల్పడుతున్నారని నారాయణమ్మ ఫిర్యాదు చేశారు. ఈరమ్మ (ఎమ్మిగనూరు): జీవనాధారం లేని తనను కుమారులు, కోడలు కలిసి ఆస్తి మొత్తం వారి పేరు మీద రాసివ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈరమ్మ ఫిర్యాదు చేశారు. తిరుపతమ్మ (రామళ్ళకోట): తమ ఇంటి దగ్గర నడిచేందుకు దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తిరుపతమ్మ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, వచ్చిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిధులతో ఆర్ టీ సి ప్రయాణికులకు ఉచిత మినరల్ వాటర్.



**నంద్యాల . ఆగస్ట్ 25 . (పల్లె వెలుగు ):** నంద్యాల జిల్లా కేంద్రం లోని ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో ఆర్ టీ సి కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికుల సౌకర్యం కోసం ఉచిత మినరల్ వాటర్ ఫ్లాంట్ నిర్మాణం జరుగుతుందని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆర్ టీ సి రీజనల్ మేనేజర్ రజియా సుల్తాన చెప్పారు. సోమవారం నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ప్రాంగణంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులతో చేపట్టే మినరల్ వాటర్ ఫ్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ప్రయాణికులు, కార్మికులు, ఉద్యోగుల కోసం మినరల్ వాటర్ ఫ్లాంట్ ఎంపీ డాక్టర్ శబరి మంజూరు చేయడం అభినందనీయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ సురేష్, టీడీపీ నాయకులు అజయ్, మనోజ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గా నడికుడి వెంకటేశ్వరావు



**పల్నాడు ప్రతినిధి. ఆగస్ట్ 25 . (పల్లె వెలుగు ):** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్. అండ్. బి బంగ్లా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య,చిత్తూరు హైపవర్ కమిటీ సభ్యులు కంచర్ల దేవరాజు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నడికుడి వెంకటేశ్వరావు ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో కుమ్మర్లు చాలా వెనుకబడి ఉన్నారని వారిని సామజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా అభివ ృద్ధి చేయాలనే ఉద్దేశంతో కుమ్మర శాలివాహన సంఘంలో పనిచేసిన వ్యక్తి,కులస్తులతో ఉన్నా అపార సత్సంబంధాలు కలిగిన వ్యక్తి నడికుడి వెంకటేశ్వరావు ను ఈ జిల్లాకి అధ్యక్షులుగా చేస్తే బాగుంటుందనే ఆలోచనతో జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్లలో,జిల్లాల్లో,నియోజకవర్గలలో,మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలు వేస్తూ కుమ్మర్ల సమస్యలపై పోరాతూ కుమ్మర్లను అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసే విధంగా క ృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ నన్ను నమ్మి పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం కు అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర,వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వరావు,ప్రధాన కార్యదర్శి బెజవాడ అదిశేషయ్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలు తిరిగి కుమ్మర్ల సమస్యలు తెలిస్కొని వాటిని పరిష్కరించే విధంగా చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో ఉన్నా ఏడు నియోజకవర్గలలో,మండలాల్లో పూర్తిస్థాయి కమిటీలు వేసి పల్నాడు జిల్లా కుమ్మర్ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కుమ్మర్ల ఐక్యతను చాటుతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇందుర్తి వెంకట శివన్నారాయణ,ప్రధాన కార్యదర్శి పిడతల నాగమల్లేశ్వరరావు,కార్యనిర్వాహన కార్యదర్శి బాపనపల్లి శివరాం,కోటప్పకొండ శాలివాహన సత్రం అధ్యక్షులు దొంతుల రంగయ్య,ప్రధాన కార్యదర్శి నవులూరి యలమంద,పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం పెద్దలు,ఏడు నియోజకవర్గాల,మండలాల,గ్రామాల నుంచి కుమ్మర శాలివాహన సంఘం పెద్దలు,నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు..

# నేత్రదానం చేసి అంధత్వ నివారణకు సహకరించండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నేత్రదానం చేసి అంధత్వ నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రజలకు పిలుపునిచ్చారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలకు సంబంధించి పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేది నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు 40 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించబడుతున్నాయన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని, నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. దేశంలో 1,20,000 మంది అంధత్వంతో బాధపడుతున్నారని, ప్రతి ఏడాది 25 వేల నుండి 30 వేల నేత్రాలను సేకరించగలిగితే అంధత్వాన్ని నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు. మరణానంతరం మీ కళ్ళు నశించిపోకుండా ఇద్దరు కార్నియా అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు. మరణించిన వ్యక్తి సమాచారాన్ని 6 గంటల లోపల సమీపంలోని కంటి సేకరణ కేంద్రానికి ఇస్తే వైద్య సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరిస్తారని తెలిపారు. జాతీయ నేత్రదానం పక్షోత్సవాల సందరరేగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో విద్యార్థులకు చైతన్యం తీసుకువచ్చేలా క ృషి చేయాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ప్రజల మూఢనమ్మకాలు వదిలి నేత్రదానానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నేత్రదానం అన్ని దానాల్లోకి గొప్ప దానం అని, చనిపోతూ కూడా నేత్రదానం చేసి చిరంజీవులు కావాలని కోరారు. నేత్ర దానం కొరకు నేత్ర బ్యాంక్ 98499 03116, 96406 92299 నంబర్ లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డి ఎం హెచ్ ఓ డా.శాంతి కళా, జిల్లా అంధత్వ సంస్థ డిపిఎం డా.సంధ్య రెడ్డి, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ అధికారి డా. జఫ్రుల్లా, ఆప్తాల్మిక్ ఆఫీసర్ పరమేశ్వర రెడ్డి, ఐ డొనేషన్ కౌన్సిలర్ శివ శంకర్, పాల్గొన్నారు ..

# సీఎం సహాయనిధి ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి... ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు లబ్ధిదారునికి అందజేశారు...కర్నూలు జిల్లా గోనెగండ్లకి చెందిన ములింటి హంపా రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొందారు... ఎంపీ నాగరాజు ని సంప్రదించి సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.41,018 మంజూరు అయ్యాయి... ఈ మేరకు ఎంపీ తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు...

# రసాయన ఎరువులు భూ సారాన్ని దెబ్బతీస్తాయి. ఏవో

రసాయన ఎరువు భూసారాన్ని దెబ్బతిస్తాయని రైతులు నానో యూరియా, నానో డిఏపి వాడాలని మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా సూచించారు సోమవారం ఏవో ఆధ్వర్యంలో ఇఫ్కో కంపెనీ వారు నానో యూరియా మరియు నానో డిఏపి పై అవుకు మండల లోని అవుకు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా మాట్లాడుతూ ప్రతి రైతు నానో యూరియా మరియు నానో డిఏపిలపై ఉన్న అపోహలు తొలగించి వాటిని వాడి మంచి దిగుబడులు సాధించాలి అని తెలియజేశారు. రసాయన ఎరువు అయిన యూరియా వాడటం వల్ల భూ సారం దెబ్బతింటుంది అదే నానో యూరియా మరియు నానో డిఏపి వాడటం వల్ల భూమికి ఎటువంటి నష్టం కలగదు,పిచికారి చేయటం వల్ల మొక్కకు నేరుగా అందుతుంది పైగా ఖర్చు,సమయం కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా తో పాటు ఇఫ్కో కంపెనీ సేల్స్ ఫెర్టిలైజర్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత ముఖ్యం

## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) కార్యక్రమానికి వచ్చిన అర్జీలను అధికారులు వేగంగా, నాణ్యంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, %ూ+=ూ% లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పరిష్కరించిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఆడిట్ చేయాలని, అలాగే 'బియాండ్ ఎస్ఎల్ఏ' (%దీవఎశీఅఏ ూాూ% – సర్వీస్ లెవెల్ అగ్రిమెంట్) గడువు దాటకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, సీఎంఓ (ముఖ్యమంత్రి కార్యాలయం) గ్రీవెన్స్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై కలెక్టర్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడీ, హౌసింగ్ పీడీల వద్ద ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించి, వాటిని గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు తిరిగి రీ-ఓపెన్ కాకుండా సమస్యలను సమగ్రంగా పరిష్కరించడంపై అధికారులు ద ృష్టి పెట్టాలని కలెక్టర్ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి. నవ్య, డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మతో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



## కలెక్టరేట్ లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....రసాయనాల వల్ల తయారు చేసే విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి హాని జరిగిందని, అందువల్లప్ర జలు పర్యావరణానికి హాని జరగకుండా మట్టి వినాయకులను పూజించాలని కోరారు.. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన 800 మట్టి వినాయకుల విగ్రహాలను కలెక్టర్ కార్యాలయం లో పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగింది. ముందుగా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ మరియు పీజీఆర్ఎస్ కు వచ్చిన ప్రజలకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడానికి గాను అనేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా 3000 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి కలెక్టరేట్ లో 800 విగ్రహాలు ఉచితంగా పర్యావరణహిత సంచిలో అందజేశామని తెలిపారు. కర్నూలు సి- క్యాంప్ సెంటర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం దగ్గర 2200 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డి ఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, డిడి మైన్స్ రాజశేఖర్,జెడ్ఎం ఇండస్ట్రీస్ మధుసూదన్ , ఏవో శివరాముడు, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పి సి బి పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఓం మహా గణాధిపతయే నమః

**భక్త మహాశయులకు మరియు భక్తాగ్రేసురులకు శ్రీ భగవత్ సేవా సమాజ్ తరుపున ముందస్తు శ్రీ వినాయక చవితి శుభాకాంక్షలు.**

పల్లె వెలుగు నంద్యాల. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, వర్ష ఎళీళీతువు, దక్షిణాయనం, భాద్రపద మాస శుక్ల చవితి నాడు ఈ వినాయక చవితి పండుగ మనమందరము జరుపుకొనుచున్నాము. అనగా ఈ మాసం 27/8/2025.శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు గత 12 సంవత్సరముల నుంచి ఈ వినాయక చవితి ఉత్సవములు జరుపుచున్నారు. 2012 వ సంవత్సరము నుంచి శ్రీ భగవత్ సేవా సమాజ వారి ఆధ్వర్యంలో మహానగరాలకే పరిమితమైన మహా స్వరూపాలను పర్యావరణానికి అనుకూలంగా కాలుష్య రహిత గణపతులను, స్వంత ఆలోచనలతో 16 అడుగుల ఎత్తులో తయారు చేయుచున్నాము. మొట్టమొదటిసారిగా 2012వ సంవత్సరంలో నారికేల గణపతితో ప్రారంభం చేయడం జరిగినది. ఆ రోజు నుంచి ఈరోజుటి వరకు ఎన్నో కాలుష్యరహిత గణపతులను చేయడం జరిగినది. అందులో భాగంగా ఈ సంవత్సరం శ్రీ కదళీ పూర?ఫల మహాగణపతిగామీ ముందు స్వామి వారు విచ్చేయుచున్నారు.భగవంతునికి సమర్పించటానికి ఎన్ని ఫలాలు ఉన్నప్పటికీ సృష్టిలో అరటిపండు కే తొలి ప్రాధాన్యం- అరటికి పూర?ఫలం అని పేరుంది.ఈ కదళీ పూర? ఫల మహాగణపతికి దాదాపు 12,108 డజన్ల అరటి ఫలాలతో అలంకరణ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ సంవత్సరం లోక కళ్యాణార్థం కొరకు

ప్రప్రథమంగా శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ వినాయక స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం

28/08/25 వ తారీకున అనగా గురువారం సాయంత్రం 4.23 గంటలకు కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుపవలెనని పాలక వర్గం వారు నిశ్చయించడం జరిగినది.



**దర్శన సమయాలు.** ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు మరియు సాయంత్రం ఐదు నుంచి రాత్రి 9:00 వరకు

**ఈ ఉత్సవాలు పాంచాహ్నిక దీక్షతో** స్మార్త పండిట్ శ్రీ యాదవల్లి కార్తికేయ శర్మ నేత ృత్వంలో జరుగును.ఈ మహాస్వరూప నిర్మాణం చేసిన వారు డెకరేటర్ శివారెడ్డి వారి బ ృందంసాంప్రదాయ పద్ధతిలో కలకత్తా మట్టితో చేసిన శ్రీ గణపతి స్వామి వారిని మహా స్వరూపం ముందు ప్రతిష్టించి, 5 వ రోజు అనగా 31/08/2025 వ తేదీన ఈ స్వామి నిమ్మజ్జనం మా వరకు వెళ్ళి చేసి వస్తాము.శ్రీ కదళీ పూర?ఫల మహాగణపతిగా కొలువు తీరిన మహాస్వరూప దర్శనం 31/08/2025 రాత్రి 9.00 గంటల వరకు ఉంటుంది భక్తులు గమనించగలరు.స్వామి వారికి సమర్పించిన లడ్డు మహా ప్రసాదం వేలం పాట ఉండదు, ప్రసాద సేవగా ఒక భక్తునికి అవకాశం ఉంటుంది.నంద్యాల మరియూ పరిసర ప్రాంత ప్రజలు మేము ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి చేస్తున్న

**శ్రీ కదళీ పూర?ఫల మహాగణపతి** మహాస్వరూపాన్ని దర్శించుకుని స్వామివారి అనుగ్రహం పొందగలరని ఆశిస్తున్నాము.

## వికలాంగుల పింఛన్ పునరుద్ధరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన వికలాంగుల పింఛన్‌లను వెంటనే పునరుద్ధరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) డిమాండ్ చేసింది. ఈ మేరకు వైకాపా వికలాంగుల విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షులు పి. పాండురంగ నేత ృత్వంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పాండురంగ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మందికి పైగా వికలాంగులకు పింఛన్ తొలగించిందని, గతంలో ఇస్తున్న రూ. 3,000 పింఛన్ బదులు వికలాంగులకు రూ. 400 పెన్షన్ ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. ఇది వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తుందని, వారి జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.

**ప్రధాన డిమాండ్లలో కొన్ని:** తొలగించిన వికలాంగుల పింఛన్‌లను వెంటనే పునరుద్ధరించాలి.

వైకల్య శాతం ఆధారంగా కాకుండా, అందరికీ ఒకే రకమైన పింఛన్ ఇవ్వాలి. ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయుల పై ఆరోపణలు, ఫిర్యాదులు చేయించి గతంలో పని చేసిన సిబ్బంది తిరిగి పాఠశాలకు రావాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందిని మార్చాలని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, న్యాయం చేయాలని కర్నూలు ఎపిజె అబ్దుల్ కలాం మున్సిపల్ హైస్కూల్ కు చెందిన ప్రస్తుతం పని చేస్తున్న హెడ్ మాస్టర్, అధ్యాపక సిబ్బంది ఫిర్యాదు చేశారు. పింఛన్ల తొలగింపునకు ఎలాంటి కొత్త నిబంధనలను తీసుకురావద్దు. వైకల్యం కారణంగా అంగ, సామాజిక, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం అండగా నిలవాలి.తమ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వైకాపా వికలాంగుల విభాగం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో వైకాపా వికలాంగుల విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేత్రదానంతో చిరంజీవులు కండి: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సోమవారం పక్షోత్సవాల కరపత్రాలను, వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమాలు ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కొనసాగుతాయి.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నేత్రదానం ఒక పవిత్రమైన బాధ్యత అని అన్నారు. "నేత్రదానం చేయండి, మరొక ఇద్దరు చూపులేని వారికి చూపు ప్రసాదించండి" అని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నేత్రదానంపై ముఖ్య సూచనలు:ఒక వ్యక్తి మరణించిన ఆరు గంటల లోపు సమాచారాన్ని సమీపంలోని కంటి సేకరణ కేంద్రానికి తెలియజేస్తే, వైద్య సిబ్బంది వచ్చి నేత్రాలను సేకరిస్తారు. ప్రజలు తమ మూఢనమ్మకాలను వీడి నేత్రదానానికి ముందుకు రావాలి.అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం గొప్పదని, చనిపోతూ కూడా నేత్రదానం చేసి చిరంజీవులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఎస్ఆర్ఎంఓ డా. వెంకటరమణ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, ట్రాన్స్‌ప్లాంట్ కోఆర్డినేటర్లు సంపత్, అర్షద్ భాష, కార్నియా రికవరీ టెక్నీషియన్లు గంగాధర్, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు పునరుద్ధించాలని, దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లలో వెరిఫికేషన్ పేరుతో వికలత్వ శాతాన్ని తగ్గించారని కలెక్టరేట్ వద్ద ధర్నా.



పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వికలాంగుల పెన్షన్లకై చేపట్టిన రీవెరిఫికేషన్ ప్రక్రియలో అర్హులైన, నిజమైన వికలాంగుల, హెల్త్ పెన్షన్లు, మానసిక వికలాంగుల పెన్షన్లు తొలగించడం అన్యాయం కనుక, తొలగించిన పెన్షన్లు అన్నిటిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, వికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డిజేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ మరియు వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి డీఎంహెచ్వో వెంకటరమణ కి వినతిపత్రం అందడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెలోరే అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ అర్హులైన ప్రతి వికలాంగులకు పెన్షన్ పునరుద్ధరించాలని, ఇటీవల వెరిఫికేషన్ పేరుతో వైద్యులు వికలత్వ శాతంను భారీగా తగ్గించారని, 2010లో సదరం క్యాంపులో ముగ్గురు డాక్టర్లతో పాటు ఫిజియోథెరపీ డాక్టర్ దాదాపుగా ఒక్కొక్క వికలాంగుడిని 10 నిమిషాలు పరీక్షలు నిర్వహించి ఇచ్చిన సర్టిఫికెట్లను కాదని ఇప్పుడు ఒక్క డాక్టర్ పరీక్షలు చేసి ఇష్టం వచ్చినట్లుగా వైకల్య శాతాన్ని తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇటీవల మంజూరు చేసిన సదరం సర్టిఫికెట్ల పై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలిపారు. పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న వికలాంగులకు ఈ ప్రభుత్వం చాలా అన్యాయం చేసింది అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి శాపంగా ఉన్న 174 వ జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల సంజీవిని అయిన దివ్యాంగుల చట్టం 2016 ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్ అసెంబ్లీలో ఆమోదిస్తే దివ్యాంగుల జీవితాలలో వెలుగులు ఉంటాయని ఆయన కోరారు. ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యుల పైన కఠినమైన చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమిత్ అధ్యక్షులు మరియదాసు, డీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి శివశంకర్, దేవరాజు, డిహెచ్పిఎస్ అధ్యక్షులు సుధాకర్, సామాజిక సేవకుడు మురళి, దివ్యాంగుల సంఘం నాయకులు కిరణ్ కుమార్, నబి రసూల్, మనన్, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అక్రమాలపై డీఈఓ నిర్లక్ష్యం.. ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడులోని ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. కాలం చెల్లిన ప్రభుత్వ ఉచిత పుస్తకాలను విద్యార్థులకు అక్రమంగా అంటగట్టి రూ. 7,800 వసూలు చేశారని ఒక విద్యార్థి తండ్రి ఆరోపించారు. ఈ విషయంలో కర్నూలు జిల్లా డీఈఓ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ప్రభుత్వం ఉచితంగా అందించే పుస్తకాలను సేకరించి, వాటిని విద్యార్థులకు అమ్ముకోవడం ఒక తీవ్రమైన నేరమని, ఈ అక్రమానికి పాల్పడిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గత ఐదు వారాలుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆరోపించారు. ఈ ఘటనలో స్కూల్ యాజమాన్యానికి డీఈఓ సహకరిస్తున్నారని, అందుకే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వేదాంత్ అనే ఆరో తరగతి విద్యార్థి నుంచి రూ. 4,200, నిశాంత్ అనే మూడో తరగతి విద్యార్థి నుంచి రూ. 3,600 అక్రమంగా వసూలు చేశారని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విచారణలో నిర్లక్ష్యం వహించి వారికి సహకరిస్తున్న డీఈఓపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యపై కలెక్టర్ తక్షణమే ద ృష్టి సారించి న్యాయం చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి: కాంగ్రెస్ పార్టీ డిమాండ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన ఆయన, ఉల్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిలాని భాషా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా రైతులకు ఎలాంటి గిట్టుబాటు ధర కల్పించకపోవడం దురద ృష్టకరమని అన్నారు. పంటలకు సరైన ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉల్లి క్వింటాల్‌కు కేవలం రూ. 400 మాత్రమే లభిస్తోందని తెలిపారు. కనీసం రూ. 2,000 మద్దతు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దాపురించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని జిలాని భాషా అన్నారు. అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని, రైతే రాజు అని చెప్పిన నేటి ప్రభుత్వంలో రైతులు కూలీలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం, ప్రజలు బాగుంటారని, వ్యవసాయాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మార్కెట్ యార్డ్ కార్యాలయంలోని సెక్రటరీ, డైరెక్టర్లను కలిసి రైతుల దుస్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రీ పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, కాంగ్రెస్ నాయకులు డి.వి. సాంబశివుడు, బి. బతుకన్న, షేక్ ఖాజా హుస్సేన్, ఈ. లాజరస్, ఆర్. ప్రతాప్, ఎన్. సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నవనంది రోటరీ ఆధ్వర్యంలో పర్యావరణ గణేశ విగ్రహాలు పంపిణీ



నంద్యాల . ఆగస్ట్ 25 . (పల్లె వెలుగు ):నవనంది రోటరీ మనం పర్యావరణ అనుకూల గణేశ విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త ముఖ్య అతిథిగా పాల్గన్నారు.పర్యావరణ అనుకూలమైన గణేశ విగ్రహాలను వినియోగమును ప్రోత్సహించాలని ఆయన అన్నారు. మా క్లబ్‌కు ముఖ్య అతిథి గా సిఐ మల్లికార్జున గుప్తా విగ్రహాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని అధ్యక్షుడు బచ్చు బాలక ృష?, పడకండ్ల సుబ్రమణ్యం అన్నరు. ఈ కార్యక్రమంలో కె. శశిధర్, కార్యదర్శి. కె. నవీన్, ఎన్.మధు, వి.త్రివిక్రమ్, బి.శివప్రసాద్ జె.రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వినాయక చవితి పండుగను మతసామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పండుగ సందర్భంగా నిర్వహించిన శాంతియుత కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో వివిధ మతాలకు చెందిన పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలందరికీ ముందుగానే వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రధాన సూచనలు, ఆదేశాలు:** సీసీ కెమెరాలు: ముఖ్యమైన వినాయక విగ్రహాల వద్ద తాత్కాలిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాల నిఘాతో నేరాలను అరికట్టడం సులభమని ఎస్పీ అన్నారు. భద్రత: ఉత్సవ కమిటీ సభ్యులు రాత్రివేళల్లో విగ్రహాల వద్ద తప్పనిసరిగా కాపలా ఉండాలి. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్ఠం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలు: ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఉత్సవాలను నిర్వహించాలి.వదంతులు నమ్మవద్దు: సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వాటిని షేర్ చేయవద్దని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియా గ్రూపులపై నిఘా ఉంచామని తెలిపారు.పోలీసుల సహకారం: ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక పోలీసుల ద ృష్టికి తీసుకురావాలని కోరారు.కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని, కుల, మతాలకు అతీతంగా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ విక్రమ్ పాటిల్ అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, డీఎస్పీ బాబు ప్రసాద్, వివిధ పోలీస్ అధికారులు, మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ మరింత అవసరం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని అన్ని శానిటేషన్ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య తనిఖీదారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ మరింత అవసరమని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. సోమవారం ఆయన వెంకటరమణ కాలనీ, బాలాజీ నగర్, రామలింగేశ్వర నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్థానికులను కలుసుకుని, పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భగా కమిషనర్ మాట్లాడుతూ %--% పారిశుద్ధ్య తనిఖీదారులు నిత్యం క్షేత్రస్థాయిలో స్వఛతే పనులను పర్యవేక్షించాలని, సమస్యలు వచ్చాక స్పందించడం కాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని, డ్రైనేజీ కాలువలను ప్రతివారం శుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు మునిస్వామి, రాజు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం ప్రమాణ స్వీకారం



కడప ఇంచార్జ్ ఆగస్టు 25 పల్లె వెలుగు కడపలోని కాలువ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం చైర్మన్ టీ.క ృష? రెడ్డి మరియు డైరెక్టర్ల ఆకుల గోపినాథ్,వల్లెపు లక్షిదేవి ప్రమాణ స్వీకారం చేశారు..ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్ %ు% కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి. పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతు సేవా సంఘం రైతుల సంక్షేమానికి మరింతగా క ృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేట్ సుబ్బా రెడ్డి ,రమణ,తోట వెంకటసుబ్బయ్య,మోడమీద పల్లి సురేష్, రైతులు,సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# శాంతిరామ్ కళాశాలలో

## బి.టెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్



నంద్యాల. ఆగస్ట్ 25 . (పల్లె వెలుగు ):శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌లోని మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను స్వాగతించడానికి ఒక గొప్ప ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది.ఇది వారి విద్యా ప్రయాణానికి నాంది పలికింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు.సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎం. శాంతిరాముడు కళాశాల దార్శనికత మరియు లక్ష్యాన్ని నొక్కి చెబుతూ సూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. “సంకల్ప శక్తితో పురోగతి సాధ్యమవుతుంది” అని ఆయన పేర్కొన్నారు మరియు విద్యార్థులు రాణించాలనే దృఢ సంకల్పాన్ని పెంపొందించుకోవడానికి ప్రేరేపించారు. సాంకేతిక నైపుణ్యం మరియు మానవ విలువల మధ్య సమతుల్యతను సాధించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు, వారి తల్లిదండ్రులను గౌరవించాలని, నిజాయితీగా ఉండాలని మరియు వారి విద్యా కార్యకలాపాలతో పాటు సమగ్రతను పెంపొందించుకోవాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానం రైతులకు చేరుకోవాలి, తద్వారా తక్కువ పురుగుమందులతో ఎక్కువ ఉత్పత్తి పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం తల్లిదండ్రులతో సంభాషించారు మరియు పాఠ్యాంశాలు, సహ-పాఠ్యాంశాలు మరియు పాఠ్యేతర కార్యకలాపాల గురించి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు విద్యార్థులను సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలలో స్థిరంగా పాల్గొనవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు మరియు ఆవిష్కరణ మరియు సృజనాత్మకతను బలోపేతం చేసే పరిశోధన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనమని వారిని ప్రోత్సహించారు.విభాగాధిపతులు కూడా సమావేశంలో ప్రసంగించారు. బేసిక్ సైన్సెస్ హెచ్‌ఓడీ డాక్టర్ బి. శేషయ్య క్రమశిక్షణ మరియు సమగ్ర అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించడానికి నైపుణ్య అభివృద్ధి మరియు స్థిరత్వం యొక్క అవసరాన్ని సిఎస్ఇ హెచ్‌ఓడీ డాక్టర్ ఫరూక్ హైలైట్ చేశారు. డేటా సైన్స్ హెచ్‌ఓడీ డాక్టర్ రమా దేవి, జీవితంలో సానుకూలత మరియు విజయవంతమైన కెరీర్‌కు క్రమశిక్షణను కీలక అంశాలుగా నొక్కి చెప్పారు. ఇసిఇ హెచ్‌ఓడీ డాక్టర్ వై. మల్లికార్జున, సెమీకండక్టర్ పరిశ్రమలో ఉన్న విస్తారమైన అవకాశాలను వివరించారు.మరియు సంబంధిత సాంకేతిక నైపుణ్యాలతో తమను తాము సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.హెచ్‌ఓడీ డేవిడ్, విద్యార్థుల జ్ఞానం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని పెంపొందించడంలో వర్క్‌షాప్‌లు మరియు శిక్షణా కార్యక్రమాల ప్రాముఖ్యతను చర్చించారు. ఈఈఈ విభాగం హెడ్ డాక్టర్ వై. వీరేష్ ఈ రంగంలో రాబోయే అవకాశాలు మరియు సవాళ్లపై మాట్లాడారు. వివిధ ఈఈఈ ఈవెంట్‌లు మరియు సాంకేతిక రంగంలో దాని ప్రాముఖ్యతపై ఆయన మాట్లాడారు విద్యార్థి వ్యవహారాల డీన్ లావణ్య, కెరీర్ అభివృద్ధిలో, ముఖ్యంగా నియామక ప్రక్రియలలో కమ్యూనికేషన్ నైపుణ్యాల ప్రాముఖ్యతపై దృష్టి సారించారు. కళాశాల నిర్వహించే జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వ్యక్తిగత వృద్ధిని



పెంపొందించుకోవడానికి వేదికలను ఎలా అందిస్తాయని కూడా ఆమె వివరించారు. బ్రిటిష్ కౌన్సిల్‌తో సంస్థ యొక్క అవగాహన ఒప్పందాన్ని ఆమె మరింత హైలైట్ చేసింది, ఇది విద్యార్థులు భాషా ప్రావీణ్యం యొక్క ప్రపంచ ప్రమాణాలను పొందడంలో సహాయపడుతుంది.ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ సౌమ్య, సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ కింద నిర్వహించబడిన వివిధ పరిశోధన కార్యకలాపాలపై వెలుగునిచ్చింది మరియు విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులలో తమను తాము పాల్గొనమని ప్రోత్సహించారు.తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు, సమగ్ర అభివృద్ధికి సహాయక వాతావరణాన్ని సృష్టించడానికి సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నారు. విద్యావేత్తలు, క్రీడలు, సాంస్కృతిక మరియు సహ-పాఠ్య కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శనకారులను పతకాలు, నగదు బహుమతులు మరియు ధృవపత్రాలతో గుర్తించారు. ప్రతి బ్రాంచ్ నుండి అకడమిక్ టాపర్‌లను ప్రత్యేకంగా ప్రశంసా చిహ్నంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లతో సత్కరించారు.విద్యార్థులు తమ ఆకాంక్షలను పంచుకున్న ఇంటరాక్టివ్ సెషన్‌తో కార్యక్రమం ముగిసింది, ఇది సంస్థలో వారి నాలుగు సంవత్సరాల ప్రయాణానికి ఆశాజనకమైన ప్రారంభాన్ని సూచిస్తుంది.

## విశ్వభారతి ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం పెంచికలపాడులోని విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేశారు. మానసిక వికలాంగుల సంక్షేమం, వారికి న్యాయ సహాయం అందించడం కోసం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో %యూఖవీ% (లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనోన్యాయ్) కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.తనిఖీలో భాగంగా న్యాయమూర్తి ఆ వార్డులోని మానసిక వికలాంగులతో మాట్లాడి వారి న్యాయపరమైన హక్కుల గురించి వివరించారు. అనంతరం, %యూఖవీ% సభ్యులు, వారి ఫోన్ నంబర్లు గల బోర్డును ఆవిష్కరించారు. మానసిక వికలాంగులు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే బోర్డుపై ఉన్న నంబర్లకు ఫోన్ చేస్తే తగిన సహాయం అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా, మానసిక వికలాంగుల ఆరోగ్య సంరక్షణ, వారికి అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి ఆసుపత్రి డాక్టర్ మహేంద్ర కుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ శివ శంకర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కదం తొక్కిన విద్యార్థులు

**ఆర్ట్స్ కళాశాలలో నెట్ వర్క్ టవర్ ను తొలగించాలని కదం తొక్కిన విద్యార్థులు.**

**డి ఎస్ ఎఫ్, పి డి ఎస్ ఓ, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రోడ్డున బైఠాయించిన విద్యార్థులు.**




ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 25 ఈరోజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణంలో నిర్మిస్తున్న టవర్ తొలగించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.కళాశాల మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు.ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందించాల్సినటువంటి విషయం తక్షణమే టవర్‌ను తొలగించాలని, వారు హెచ్చరించారు.ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెట్ వర్క్ టవర్‌ను తక్షణమే తొలగించాలని డీ.ఎస్.ఎఫ్, పీ.డీ.ఎస్.ఓ, ఆర్.పీ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి రానున్న రోజుల్లో బందుకు పిలుపునిస్తామని విద్యార్థి సంఘాలుగా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు తక్షణమే తొలగించాలని ప్రత్యేకంగా మరొకసారి డిమాండ్ చేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు షకీల్ వినీల్ రాజ్ కుమార్ నవీన్ వినోద్ మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.



# నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దాం







**నగరపాలక సర్వసభ్య సమావేశంలో మేయర్ బి.వై. రామయ్య**

**రూ.4.06 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆమోదం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర ప్రజల భాగస్వామ్యంతో కర్నూలును అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. ఈ నెల 2న అనివార్య కారణాల వల్ల వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశాన్ని తిరిగి సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కమిషనర్ పి.విశ్వనాథ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. మొత్తం 15 తీర్మానాలను ఆమోదించారు. రూ.4.06 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. అదేవిధంగా నగరంలో రహదారులు, డ్రైనేజీ, పార్కులు, పైప్‌లైన్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం జోన్ల ఏర్పాటు, వీధి దీపాల ఏర్పాటు, వీధి శునకాల బెడద నివారణ, శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడం, పారిశుద్ధ్యం, మున్సిపల్ పార్కింగ్ ప్రదేశాల్లో వ్యాపారాల నిషేధం, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వఛతే పనుల కోసం యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై చర్చించారు. వార్డుల్లో కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వెంచర్లలో మౌలిక వసతులు కల్పించని రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్లూరు పరిధిలో నుంచే ఆదాయం ఎక్కువగా వస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు. వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని సూచించారు.కమిషనర్ మాట్లాడుతూ%ొా% ఘన వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాల వద్ద స్వఛతే కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన అంశాలను పరిష్కరిస్తామని, నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారం తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, వాజిద్, టీపీఆర్ఓ శ్రీనివాసులు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు** 1. 25వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.45 లక్షలతో పైప్‌లైన్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 2. 43వ వార్డు సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి రూ.27 లక్షలు కేటాయించారు. 3. 44వ వార్డు వీనస్ కాలనీ పార్క్ అభివృద్ధికి రూ.44 లక్షలు మంజూరు చేశారు. 4. 45వ వార్డు వెంకటరమణ కాలనీ, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 5. జోహరపురం డంప్‌యార్డు నుండి ఇందిరమ్మ కాలనీ వరకు బీటీ రోడ్ మరమ్మత్తులు చేపట్టేందుకు రూ.26 లక్షలు కేటాయించారు. 6. 26వ వార్డు దేవనగర్‌లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించారు. 7. 38వ వార్డు ఎల్.పేట, మునగాలపాడు ప్రాంతాల్లో సీసీ రహదారి, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.56 లక్షలు కేటాయించారు. 8. 38వ వార్డు సమతానగర్, సాయినగర్ ప్రాంతాల్లో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.54.50 లక్షలు కేటాయించారు. 9. 39వ వార్డు అంబేద్కర్ నగరంలో రూ.42 లక్షలతో సీసీ డ్రైన్, సీసీ రహదారి నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. 10. 40వ వార్డు లక్ష్మణ్‌సింగ్ కాలనీ, మమతానగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, రహదారుల నిర్మాణానికి రూ.47.50 లక్షలు కేటాయించారు. 11. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం వివిధ ప్రాంతాలను గ్రీన్ జోన్%--%46, రెడ్ జోన్%--%51, అంబర్ జోన్%--%31గా విభజించి, అందులో ఏర్పాటు చేయాల్సిన షాపుల సంఖ్యలను ఆమోదించారు. 12. లక్ష్మీపురం గ్రామ సర్వే నెం.793 పార్ట్‌లో 6 ఎకరాల విస్తీర?ంలో గ్రీన్‌కో సంస్థ సి.ఎస్.ఆర్. నిధులతో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.13. కల్లూరు గ్రామ సర్వే నెం.585లో 15 సెంట్ల స్థలంలో శాంతి మనల మహిళా సమైఖ్య వారు స్త్రీ శక్తి భవనం/కార్యాలయం నిర్మించేందుకు నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు.14. ప్రజారోగ్య విభాగం ఆప్కాస్ కింద పనిచేస్తూ మరణించిన జె.రాముడు స్థానంలో ఆయన కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం ఇవ్వడానికి ఆమోదం తెలిపారు. 15. గార్గేపురం డంప్‌యార్డు వద్ద ఆంటోనీ లారా ఎన్విరో సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ ప్లాంట్ ద్వారా చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం 15 ఎకరాల భూమిని కేటాయించేందుకు ఆమోదం తెలిపారు.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.

రుద్రవరం. పల్లె వెలుగు : యూరియా రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి సుమతి , ఎస్సై మహమ్మద్ రఫీ అన్నారు. సోమవారం మండలంలోని ఆలమూరు మందలూరు గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను వ్యవసాయవిస్తరణ అధికారి రాజు, వీఆర్వో పుల్లయ్య, ఏఎస్ఐ బాలన్నతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రసాయనిక ఎరువులు మందులు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు, గోడౌన్లు, పరిశీలించారు. అనంతరంవారు మాట్లాడుతూ యూరియా ను ప్రభుత్వము నిర?యించిన ధరకే విక్రయించాలన్నారు. కొందరు డీలర్లు యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు ఎక్కువ రేట్లకు అమ్ముతున్నారని ఆరోపణలు వస్తున్నాయన్నారు. అందువల్ల దుకాణాల యజమానులు యూరియా కొరత సృష్టించకుండా రైతులకు యూరియా బస్తాలను విక్రయించాలన్నారు. ఎవరైనా యూరియా బస్తాలను దాచిపెట్టి రైతులకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.





## వరి మడి కాదండోయ్ అర్జునాపురం ,నందింపల్లె రహదారి వరి మడిని తలపిస్తున్న రహదారి



దొర్నిపాడుఆగస్టు 25 పలివెలుగు న్యూస్ ఏ ప్రభుత్వం వచ్చిన మా గ్రామానికి వెళ్లే రహదారులు నరకయాతనగా వరిమడుగులను తలపిస్తూ దర్శనమిస్తున్నాయంటూ దొర్నిపాడు మండలంలోని అర్జునపురం సమీపంలో ఉన్ననందింపల్లె గ్రామ ప్రజలు అంటున్నారు ,మా గ్రామాలకు వెళ్లే రహదారినిర్మాణానికి గ్రహణం అడ్డువచ్చినట్టు 2019లో ఎన్నికల కోడ్ రావడంతో కేవలం ఒక కిలోమీటర్ వరకు రోడ్డు పనులు నిలిచిపోవడంతో కిలోమీటర్ ప్రయాణించాలంటే సుమారు రెండు గంటల ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రజలుఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్లాలన్న పంట ధాన్యం ఇళ్లకు చేరువేరుచుకోవాలన్న వాహనదారులు, ప్రజలు ,రహదారి సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారు, 2014 ,19 సంవత్సరంలో ఉన్న టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న భూమా అఖిలప్రియ దొర్నిపాడు కెసి కెనాల్ నుండి అమ్మిరెడ్డి నగర్ అర్జున్నాపురం నందింపల్లి వరకు ఉన్న తార్రోడును తొలగించి కొత్త రోడ్డు వేయడానికి పనులు మొదలుపెట్టారు, అయితే తీరా కిలో మీటర్ పనులు నిలిచిపోయాయి, 2019లో అధికారంలోనికివచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన కిలోమీటర్ కూడా వేయకపోవడంతో ఐదు సంవత్సరాలు బురద, నీళ్లల్లో ప్రయాణాలు ప్రజలు సాగిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు

## సంకల్పశక్తితో పురోగతి సాధ్యం

పాణ్యం,ఆగస్టు,25 పల్లె వెలుగు: సంకల్పశక్తితో పురోగతి సాధ్యమని ఆర్జీయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ మిద్దె శాంతి రాముడు పేర్కొన్నారు. శాంతిరాం,ఆర్ జి యం ఇంజినీరింగ్ కళాశాలల ఓరియంటేషన్ డే కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదుకు చెందిన ప్రముఖ బిహేవియర్ మోటివేషన్ స్పీకర్ సంద్ర సుధీర్ పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ సామాజిక స్పృహ కలిగి విద్యా ప్రయాణానికి నా నాంది కావాలన్నారు. సాంకేతిక నైపుణ్యం మానవ విలువల మధ్య సమతుల్యతను సాధించే దిశగా చదువుకొన సాగించాలన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు.కొత్త ఆవిష్కరణల కోసం పరిశోధన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు.ఈ సందర్భంగా ప్రతి బ్రాంచ్లో అకాడమిక్ టాపర్లను పూర్తి రీయిం రియంబర్స్మెంట్ నగదు బహుమతి,ప్రశంసా పత్రాలతో సత్కరించారు. క్రీడలు,సాంస్కృతిక, పాఠ్య కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శన కారులను పతకాలు, నగదు బహుమతులు, దృవపత్రలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో శాంతిరాం, ఆర్జీఎం కళాశాలల ప్రిన్సిపల్ లు డాక్టర్ సుబ్రహ్మణ్యం,డాక్టర్ జయచంద్ర ప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,రామిరెడ్డి, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ సుధీర్ కుమార్, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు.

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం. ఫిర్యాదులు పునరావృతం కాకుండా నిరీ?త సమయంలో పరిష్కరించండి. జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 25-08-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని.** 1). నాకు గడివేముల మండలం గని పొలిమేరలో సర్వే నంబర్ 1106/9 నందు 3.54 ఎకరాల పొలం ఉంది. నేను పొలం సాగు చేసుకునేందుకు పోనివ్వకుండా ఎల్ కె తండాకు చెందిన బి. మధు నాయక్ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నాకు న్యాయం చేయండని ఎల్ కె తండాకు చెందిన జనార్ధన్ నాయక్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).కె.రమేష్ రెడ్డి అనే వ్యక్తి నేను హైదరాబాదులో వ్యాపారం చేస్తున్నానని నాకు డబ్బులు అవసరం ఉందని అతని సెల్ ఫోన్ ఇచ్చి పది రోజులలో డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి నా వద్ద నుండి 70,000/- రూపాయలు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ కు చెందిన రవికుమార్ ఆచారి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నాకు ఎస్సీ కార్పొరేషన్ నందు లోన్ ఇప్పిస్తానని మరియు ఉద్యోగం ఇప్పిస్తానని వహీదా అనే మహిళ నా వద్ద నుండి1,75,000/-రూపాయలు తీసుకొని లోను మరియు ఉద్యోగం ఇప్పించకుండా కాలయాపన చేస్తూ నా నంబర్ బ్లాక్ లిస్టులో పెట్టిందని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణంలోని జ్ఞానాపురంకు చెందిన కుమారి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిందా ఫిర్యాదులపై ఎస్పీ స్పందించి ఫిర్యాదుదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులు త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటికలోని సమాధులు ధ్వంసం



కోసిగి. మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో ముస్లిం స్మశాన వాటికలో కొంతమంది వ్యక్తులు సమాధులను ధ్వంసం చేశారు. స్థానికులు ముస్లింలు తెలిపిన వివరాల మేరకు ఆర్లబండ మఠం వెనకాల ఉన్న ముస్లిం సమాధులు కొన్ని సంవత్సరాలుగా ఉన్నాయి. అక్కడే గ్రామంలో చనిపోయిన వ్యక్తులను దహన సంస్కారాలు నిర్వహిస్తారు. అయితే ఆర్లబండ మఠానికి సంబంధించి భూమి అవసరమని మఠం వెనకాలే స్మశానం ఉండడంతో స్మశానంలో ఖాళీ ఉన్న స్థలాన్ని మఠంలో జరిగే కార్యక్రమాలను ఉపయోగించడానికి బాగుంటుందని గ్రామస్తులు మరియు ఓ ముస్లిం వర్గం అనుకున్నారు. వెంటనే మరో ముస్లిం వర్గానికి సంప్రదించారు. ఇది తాత ముత్తాతల కాలం నుండి స్మశానం ఉందని ఈ స్మశానాన్ని వేరే వాళ్ళకి ఇవ్వడం జరగదని , మరో ముస్లిం వర్గం తేల్చి చెప్పారు. గత మూడు సంవత్సరాల నుంచి గ్రామస్తులు మరో ముస్లిం వర్గానికి పదేపదే ఒత్తిడి చేయడం జరిగింది. ఈ స్మశానం 18 సెంట్లు ఉండగా ఈ స్మశానం స్థలాన్ని వదిలి పెట్టాలని మరో స్థలాన్ని డబ్బులతో ఒక ఎకరా కొని భూమి ఇస్తామని చెప్పారు. అయినా ముస్లింలు ససే మీరా అన్నారు. ఇక చేసేదేమీ లేక గ్రామంలో ఉన్న కొంతమంది వ్యక్తులు ఓ ముస్లిం వర్గం వారి కుటుంబీకులు పాత స్మశాన వాటికలో ఉన్న సమాధులను ధ్వంసం చేశారు. ఈ విషయం మరో ముస్లిం వర్గానికి తెలియడంతో ఇరువర్గాల మధ్య బాహాబాహి జరిగి వాదోపవాదములు జరిగాయి. ఉద్రిక్త వాతావరణం నెలకొంది.వెంటనే సంఘటన స్థలంలో పోలీసులు వచ్చి ఇరువర్గాలను స్టేషన్ కు పిలిపించి విచారణ చేపడుతున్నారు.

## గణేష్ ఉత్సవాలు కోసం ఆన్లైన్లో రిజిస్ట్రేషన్..



**కోసిగి, ఆగస్టు - 25 (పల్లె వెలుగు):** గణేష్ ఉత్సవాల కు సంబంధించి కోసిగి మండల పరిధిలో గణేష్ విగ్రహాలు ప్రతిష్టించే వారందరూ తప్పకుండా వివరాలు తెలియపరచి, ఆన్లైన్ ద్వారా గణేశ్ ఉత్సవ్ ఆన్ లైన్ లింక్ నందు తప్పక పర్మిషన్ కోసం అప్లై చేసు కోవలయును. గణేష్ విగ్రహాలు ప్రతిష్ట నిర్వహణకు 3 రోజులు మాత్రమే అనుమతి ఇవ్వబడును. 3 రోజులకు మించి అనుమతి ఇవ్వబడదు. గణేష్ ఉత్సవాల సందరరేగా మండపాల వద్ద గాని, నిమజ్జన ఊరేగింపు రోజున గాని డీ.జె లకు అనుమతులు లేవు. మండపాల వద్ద, ఊరేగింపు లో కుల, మత, సినిమా, రాజకీయాలను కించ పరిచే లేదా రెచ్చ గొట్టే విధంగా పాటలు పెట్టిన లేక ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మైక్ పాటలు పెట్టుకోవచ్చు. రాత్రిపూట కచ్చితంగా విగ్రహం వద్ద నలుగురు వ్యక్తులు పడుకోవాలని, పోలీసు శాఖ నియమ నిబంధనలను అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా %ణజీ% వాహనాలు కూడా సీజ్ చేసి, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని కోసిగి యస్.ఐ హనుమంత రెడ్డి మరియు కోసిగి సర్కిల్ సి.ఐ మంజునాథ్ హెచ్చరించారు, ఈ కార్యక్రమం కోసిగి గ్రామంలోని మార్కండేయ స్వామి కళ్యాణమండపం లో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మండలానికి చెందిన మహిళా పోలీసులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు కూడా హాజరైనారు.

## బాల అకాడమి లో ద బెస్ట్ గా నిలిచిన ఇంగ్లీష్ ఫెస్ట్.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నేడు ప్రపంచాన్ని నడిపిస్తున్న భాష ఇంగ్లీష్. ఇంగ్లీష్ నేర్చుకోవడం అనేది విద్య ,వృత్తి ,ప్రపంచ కమ్యూనికేషన్ మరియు సాంకేతికతలో ఉన్నత స్థాయి అవకాశాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాన్ని పొందడానికి ఇంగ్లీష్ జ్ఞానం చాలా అవసరం విద్యార్థులు వారి జీవితంలో ఇంగ్లీషులో అనితర సాధ్యమైన ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావలసిన నైపుణ్యాలు అందించాలనే ఉద్దేశంలో భాగంగా ' ఐగో నివా ఫెస్టా' అనే పేరుతో ఇంగ్లీష్ ఫెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మేడం మాధవి లత , ఏం రాజ్ కుమార్ , రజియా మేడం, ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ ప్రాధాన్యతను రాజ్ కుమార్ సార్ విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థులు ఎన్నో ఉపన్యాసాలు స్టోరీస్, స్కిట్స్ ,నృత్యాలు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు.

## శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోండి




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 25 :** గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్సై జగన్మోహన్ తహసిల్దార్ పద్మావతమ్మ సూచించారు. సోమవారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయంలో శాంతి కమిటీల తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వాహకులతో అధికారులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు ప్రజలకు ఇబ్బంది కలిగించేలా అధిక శబ్దం కలిగించే డీజేలకు అనుమతి లేదని డీజేల వినాయక మండపాల వద్ద గాని ఊరేగింపులకు గాని ఏర్పాటు చేయకూడదని పేర్కొన్నారు నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకొని నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర ప్రార్థన మందిరాలకు ఇబ్బంది కలిగించేలా చేరాలని అన్నారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ నిఘాతో పాటు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. శుక్రవారం అన్ని గ్రామాల్లో నిమజ్జనం పూర్తి చేయాలని వీలైనంత తొందరగా విగ్రహాల ఊరేగింపు చేసి సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. కుందునదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రమాదాలు జరగకుండా బండి ఆత్మకూర్ గ్రామంలో సెంటర్ వరకు మాత్రమే ఊరేగింపు ఉంటుందని అక్కడి నుండి నిర్వాహకులకు మాత్రమే అనుమతి ఉంటుందని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ? వేణి, వీఆర్వోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల అవగాహన సదస్సును విజయవంతంగా జరిపిన బాల అకాడమి సిల్వర్ ఓక్స్ పాఠశాల.







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో 25-08-2025 వ తేదిన అనగా సోమవారం మట్టి వినాయకుల అవగాహన సదస్సునుఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమము బాల అకాడమి పాఠశాలలో ఈనాడు మరియు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ నుండి విచ్చేసిన రామకృష? అధ్యర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాఠశాల డైరెక్టర్ రవీంద్ర నాథ్ , కరస్పాండెంట్ మాధవీలత, మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న సూక్తితో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ సంస్థ అధికారి అయిన రామకృష? చిన్నారులందరికి మట్టి విన యకులను తయారు చేసి పంపిణీ చేయడం జరిగినది. మరియు ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ వల్ల కలిగే నష్టాలు మరియు అవి వాతవరణానికి కలిగించే నష్టాలని తెలిపి, మన ప్రకృతి, పర్యా వరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత. మనదే అని, బాల అకాడమి పాఠశాల గత 10 ఎం సంఎ రాలుగా మట్టి వినా యకులను పంపిణీ చేస్తున్నది, అని ఇందుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి.

పజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చేఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులురాగాఅత్యధికంగా భూ సమస్యలు 20,గృహ నిర్మాణ శాఖ 10, పెన్షన్ 2, ఉపాధి కల్పన 2 , ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయిజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూఅర్జీలు సమర్పించారు. స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 2013 నుంచి మట్టి వినాయక విగ్రహాలతోనే ఘనంగా గణేష్ ఉత్సవాలు. పర్యావరణహితం ఉచితంగా 1200 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.



**పల్లె వెలుగు నంద్యాల .** నంద్యాల పట్టణంలోని స్థానిక బాలాజీ కళ్యాణ మండపంలో సోమవారం గణేష్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా 2013 నుంచి మట్టి వినాయక విగ్రహాలతోనే గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పి ఒ పి) విగ్రహాల వల్ల కాలుష్యం పెరుగుతున్న తరుణంలో, మట్టి వినాయక విగ్రహాల ప్రతిషా'పన ద్వారా పర్యావరణ హితమైన సందేశాన్ని ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 1200 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. స్థానికులు మట్టి విగ్రహాలను ఆరాధించేందుకు ఉత్సాహం చూపిస్తుండటం హర్షణీయమని, ఇది సమాజంలో పాజిటివ్ మార్పుకు దారితీస్తుందని పేర్కొన్నారు.అలాగే ప్రజలందరూ పర్యావరణాన్ని కాపాడే దిశగా మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిషి'ంచాలంటూ కమిటీ విజ్ఞప్తి చేసింది. నదులు, చెరువులు కలుషితం కాకుండా, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించడానికి ఇది ఎంతో అవసరమని సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత అధ్యక్షులు కశెట్టి కృష?మూర్తి, ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసకుమార్, ప్రధాన కోశాధికారి దుద్దేల సురేష్ బాబు, మిచ్చన మెట్ల సుబ్బరామయ్య, కేవిఎన్పీ సత్యనారాయణ, మహిళా కమిటీ సభ్యులు చాటకొండ గీత, శిల్ప, నాగరత్నమ్మ, లక్ష్మీ కుమారి, తాయారమ్మ పాల్గొని కార్యక్రమ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి , మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక కల్పన సెంటర్ వివేకానంద విగ్రహం దగ్గర భాష్యం స్కూల్ మరియు టాటా ఏఐఏ వారు నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ లాయర్ రామచంద్ర రావు , బనగానపల్లి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి , నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు , మధుర స్వీట్స్ చైర్మన్ లింగా రెడ్డి , ఆర్గనైజేషన్ సెక్రెటరీ దూదేకుల రాజా హుస్సేన్ , భాష్యం స్కూల్ జెడిఈవో అనిల్ కుమార్ , కర్నూలు డివిజన్ ఇంచార్జి శ్రావణ్ కుమార్ , ప్రిన్సిపాల్ హలీమ , టాటా ఏఐఏ అసిస్టెంట్ మేనేజర్ బాలరాజు , శ్రీనివాసులు , శివ సుబ్బయ్య , మల్లికార్జున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 అర్జీలు స్వీకరణ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, ప్రతిరోజూ ప్రజల నుండి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ (%గా+నా%) కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 24 అర్జీలు స్వీకరించారు. ఈ ఫిర్యాదులన్నింటినీ నిర్దేశిత గడువులోపు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాషా, స్వర్ణలత, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని:** 1. బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ కాలువకు ఆటంకం కలిగిస్తూ కాలువను ఆక్రమించి ఏర్పాటు చేసిన గుడిసెను తొలగించాలంటూ స్థానికులు బి. శ్రీనివాసులు, పద్మావతి, రమేష్, లత, త్రివేణి తదితరులు విన్నవించారు. 2. కల్లూరు చిన్నమ్మ సర్కిల్ సమీపంలోని పంచరత్న కాలనీలో సిసి రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు నారాయణరెడ్డి, విజయ్, లక్ష్మణ్, రమేష్ కోరారు. 3. కళావతి నగర్, షిరిడి సాయి నగర్, రమ్య నగర్, శివప్రియ నగర్ ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టాలని స్థానికులు నాగరాజు, శ్రీనివాసులు, బలరాం విన్నవించారు. 4. 19వ వార్డు చంద్రశేఖర్ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలను నిర్మించాల్సిందిగా స్థానికులు బి. శ్రీనివాస్‌రావు విజ్ఞప్తి చేశారు.



## నీటి సమస్యలపై నిర్లక్ష్యం- ప్రజల ఇబ్బందులు

### గణేకల్లు గ్రామానికి తక్షణమే నీటి సరఫరా పునరుద్ధరించాలి సిపిఎం



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు, ఆగస్టు 25,:** గణేకల్లు గ్రామంలో నెలలుగా కొనసాగుతున్న నీటి సమస్యను అధికారులు, ప్రజాప్రతి నిధులు పట్టించు కోవడంలేదని సిపిఎం మండల కార్యదర్శి కే.లింగన్న, మండల కార్యవర్గ సభ్యుడు వీరారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో జనార్దన్ కు వినతిపత్రం అందజేశారు. వీరిరువురూ మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ మోటార్ ద్వారా నాలుగు సిస్టెన్నులకు నీరు సరఫరా అవుతుండేదని, కానీ సిసి రోడ్లు, డ్రైనేజీలు వేయించే సమయంలో పైపులు పగిలిపోవడంతో ప్రస్తుతం రెండు సిస్టెన్నులకు మాత్రమే నీరు చేరుతోందని చెప్పారు. మిగిలిన రెండు సిస్టెన్నులకు నీరు అందక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అంతేకాకుండా పంచాయతీ మోటార్ రిపేర్ కావడంతో దాదాపు 5 నెలలుగా నీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని తెలిపారు. "గ్రామ ప్రజల సమస్యలపై పట్టించుకోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు. ప్రజా సమస్యలపై శ్రద్ధ లేకపోవడం దురద ృష్టకరం" అని వీరు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాలుగు సిస్టెన్నులకు నీటి సరఫరా పునరుద్ధరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు చిన్న వీరేష్, రామక ృష?, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థుల ప్రతిభ

### గణేకల్లు పాఠశాలలో అవగాహన కార్యక్రమం



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు,ఆగస్టు 25** ఆదోని మండలం గణేకల్లు గ్రామ పాఠశాలలో విద్యార్థులతో మట్టి వినాయక విగ్రహాల తయారీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితోనే వినాయక విగ్రహాలు తయారు చేయాలని ఉపాధ్యాయులు ప్రోత్సహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దాదాపు 25 మట్టి వినాయక విగ్రహాలు తయారు చేయగా, ప్రతీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాటిలో అత్యుత్తమంగా తయారైన మూడు విగ్రహాలను గుర్తించి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. మిగిలిన అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ మద్దిలేటి, ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ నారాయణ, ఉపాధ్యాయుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చిన్న వయసులోనే పర్యావరణానికి మేలు చేసే సంప్రదాయాలను అలవర్చుకోవడం సమాజానికి ఆదర్శమని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రామస్థులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

## స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, బిజెపి ఇన్చార్జ్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి, నాలుగు మండలాల కూటమి ముఖ్య నాయకులు.





**కోసిగి, ఆగస్టు - 25 (పల్లె వెలుగు):** ముందుగా ఎన్టీఆర్, ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి "స్త్రీ శక్తి" కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి ముఖ్య నాయకులు. స్వాతంత్ర దినోత్సవం రోజున స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టి ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేశాము అని టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం మన ఆడబిడ్డలకు అవకాశం కల్పించింది కూటమి ప్రభుత్వం అని బిజెపి ఇంచార్జ్ ఎన్. విషు?వర్ధన్ రెడ్డి అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నరవ రమాకాంత్ రెడ్డి ఈ సందర్భంగా వారు తెలిపారు. మహిళా సాధికారత కోసమే డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం దే అని ముత్తు రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో రాష్ట్రం అభివ ృద్ధి పథంలో ముందుకు పోతు,ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నాముని చూడి సురేష్ నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు.



## సమయపాలన పాటించండి ప్రభుత్వ అధికారులు. దర్శనమిస్తున్న కాలి కుర్చీలు



**సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 25** అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు సమయానికి రావలసింది పోయి మాదే ఆఫీస్ మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అని ఉదయం 11 అవుతున్న ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన సోమవారం సి బెళగల్ మండల కేంద్రంలోని చోటు చేసుకుంది, ఉదయం 11గంటలు అవుతున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సీఓలువోలు నలుగురు ఉండగా ఒకరు మాత్రమే కనపడుతూ ముగ్గురు సీఓల ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.మండలం లో ఏ పని జరగాలన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు 11 అవుతున్న కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. 11 అవుతున్న కాలి కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలన తో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు.ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగానిర్లక్ష్యంవహిస్తున్నారు అంటేఅతిశయోక్తిలేదు.ప్రభుత్వకార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చున్న ధీమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉదయం 11 గంటల సమయం అవుతున్న మండల ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో కాలి కుర్చీలను చూస్తే అర్థం అర్థమవుతుంది. ఇప్పటికైనా సమయపాలనపాటించని.ఉద్యోగులనుగుర్తించి చర్యలు తీసుకోవాలని కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఉన్నత అధికారులను కోరుకుంటున్నారు.

## పిజిఆర్ఎస్ కు మూడు దరఖాస్తులు



**సి.బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 25** ప్రజా సమస్య పరిష్కార వేదికకి మూడు దరఖాస్తులు వచ్చినట్లు డిటి తెలిపారు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికకు మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు కమ్మదహాల్ నుండి రెండు కొలతల విస్తీర? కొరకు బురాన్ దొడ్డి నుండిఒకటి పొలం ఆన్లైన్ లో చేయుట కొరకు దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాసిల్దార్ పురుషోత్తముడు తెలిపారు

## వైద్య విద్యార్థులకు క్రమశిక్షణ,అంకితభావం అవసరం




**పాణ్యం,ఆగస్టు 25, పల్లె వెలుగు:** వైద్య వ ృత్తి ఎంతో పవిత్రమైందని వైద్య వ ృత్తిలో క్రమశిక్షణను కొనసాగించాలని విజయవాడ ఎన్టిఆర్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం శాంతిరాం వైద్య కళాశాలలో వైద్య బోధన అధ్యాపకులు పీజీ విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్టీఆర్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకులు విద్యార్థుల కోసం ఆన్లైన్ లైబ్రరీ సౌకర్యం అప్ గ్రేడ్ చేస్తుందన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి పీజీ,యూజీ పరిశోధన ప్రాజెక్టులకు నిధులు పెరుగుతున్నట్లు తెలిపారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు వైద్యవ ృత్తి,మర్యాదను ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరారు తుది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 80 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్స్ లర్ ను కళాశాల యాజమాన్యం,సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మిద్దె శాంతి రాముడు,వైస్ చైర్మన్ డాక్టర్ మాధవి లత,మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వసంత చరణ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం రఘురాం, ఎండి డాక్టర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అద ృశ్యంపై కేసు నమోదు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం అల్లినగరం గ్రామానికి చెందిన శివలలిత అనే వివాహిత మహిళ అద ృశ్యంపై కేసు నమోదు చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. శివలలిత తన భర్తతో మనస్పర్థల కారణంగా పుట్టినిల్లయిన అల్లినగరం గ్రామంలో తల్లి నిమ్మకాయల సాలమ్మ దగ్గరే గత నాలుగు నెలలుగా ఉంటుందన్నారు. ఈనెల 24వ తేదీ నుంచి ఆమె కనిపించక పోవడంతో తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహానందిలో పిసిసిఎఫ్ పూజలు.

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రిన్సిపాల్ చీఫ్ కంజర్వేటర్ అఫ్ ఫారెస్ట్ అధికారి పివి .చలపతిరావు సోమవారం పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకుందాం.

### సంప్రదాయాలకు గౌరవిస్తూ పండుగ నిర్వహణ జరుపుకుందాం.

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పార్టీ,సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 25:** వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆదోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాలు పరస్పర సహకారంతో పండుగను సాఫల్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా, సంబంధిత అధికారులతో పాటు మత పెద్దలతో జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ పండుగ వేడుకలను జరుపుకోవాలని, ఎటువంటి విఘాతం లేకుండా పోలీసులు అహర్నిశలు క ృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.సమావేశంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఐఏఎస్ మాట్లాడుతూ మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, సామాజిక సౌహార్దాన్ని పెంపొందించే విధంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలి. ప్రతి ఒక్కరూ చట్టాలు, నియమాలను పాటిస్తూ అధికారులు సూచించిన మార్గదర్శకాల ప్రకారం సహకరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ హుసేన్ పీరా, డి.ఎస్.పి హేమలత, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు రద్దు చేయొద్దు...జాతీయ వికలాంగుల హక్కు వేదిక డిమాండ్

### లక్షల మందికి అన్యాయం చేసిన ప్రభుత్వం

### సిపిఎం మండల కార్యదర్శి లింగన్న



**ఆదోని అర్బన్, పల్లె వెలుగు ఆగస్టు 25** అర్హులైన వికలాంగులందరికీ పెన్షన్లు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆదోని ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్‌పిఆర్‌డీ) ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి లింగన్న సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ.4,000 నుండి రూ.6,000కు పెంచడం మంచిదేనని, కానీ లక్షల సంఖ్యలో వికలాంగుల పెన్షన్లు రద్దు చేయాలన్న నిర?యం దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పెన్షన్లు పెంచుతామని చెప్పి, ఇప్పుడు రద్దు చేయడం మోసం కాదా అని ప్రశ్నించారు. మానసిక, శారీరక వికలాంగుల పెన్షన్లు తొలగించడం చాలా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గతంలో సదరం క్యాంపుల ద్వారా ఇచ్చిన సర్టిఫికెట్లు ఫేక్ అన్న ఆరోపణలను తప్పుబట్టారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకొని, పాత శాతం ప్రకారం పెన్షన్లను కొనసాగించాలని, అర్హులైన కొత్త దరఖాస్తుదారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో జనార్దన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు హనుమంత రెడ్డి, నాయకులు వీరాంజనేయులు, దుగ్యప్ప, సిఐటియు మండల కార్యదర్శి బి.వీరారెడ్డి, రైతు సంఘం నాయకులు ఉచ్చిరప్ప, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వీరేష్, నాయకులు రామక ృష?తో పాటు దొడ్డనకేరి, పాండవగల్లు, గణేకల్లు, మధిర, అరేకల్, చిన్న హరివాణం, బసరకోడు తదితర గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

### పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోపే పరిష్కరిం చాలి



**ఆదోని, అర్బన్ పల్లె వెలుగుఆగస్టు 25,** ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ స్పష్టం చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి, నిరీ?త గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ %ూూూ%లోకి వెళ్లకుండా చూసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామస్తులు తమ సమస్యలను సబ్ కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మిగనూరు మండలం ఎర్రకోట గ్రామానికి చెందిన చిన్న హనుమన్న తన భూమికి సంబంధించి రీసర్వేలో 50 సెంట్లు తక్కువగా చూపుతున్నారని సరిదిద్దాలని వినతి చేశారు. పెద్ద హరివాణం గ్రామస్తులు కొత్త జిల్లాల ఏర్పాటు లో భాగంగా ఉమ్మడి ఆదోని డివిజన్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని మండలం దొడ్డనగిరి గ్రామానికి చెందిన శ్రీనివాసులు రీసర్వేలో తన 1 ఎకరం భూమి 80 సెంట్లుగా చూపిస్తున్నారని సరిచేయాలని కోరారు. మంత్రాలయం మండలం సూగురు గ్రామానికి చెందిన రామచంద్ర తన 2.18 ఎకరాల భూమికి సర్వే చేసి హద్దులు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, డిఎల్పిఓ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, గ ృహనిర్మాణ శాఖ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, ఆర్డీవో కార్యాలయ అధికారి రమాదేవి, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సిఐ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ అవగాహన సదస్సు

రాయదుర్గం తాలూకాలోని రూరల్ పరిధిలో గల మండలాల్లో పర్యటించిన సీఐ వెంకటరమణ మాట్లాడుతూ వినాయక చవితి రోజు వినాయకుని కూర్చోబెట్టే రోజు అందరూ పోలీస్ వారితో పని విషయం తీసుకొని కూర్చోబెట్టాలని తెలియజేశారు ఇందులో భాగంగానే రూరల్ పరిధిలోని అన్ని మండలాల్లో ఆయన పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వినాయకుని పెట్టేటప్పుడు విద్యుత్ సంబంధించి అధికారులతో సంప్రదిస్తే వారే వచ్చి మీకు విద్యుత్ సంబంధించిన నియమాలను సూచించి విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుంది అంతేకాకుండా ఎవరైనా గాని నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎక్కడైనా సంప్రదాయాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వాళ్ళు తెలిపారు వినాయకుని వినాయకుని కూర్చోబెట్టిన చోట ప్రతిరోజు సంబంధిత వాళ్లు ఇద్దరు లేదా ముగ్గురు రాత్రిపూట అక్కడే నిద్రించాలని కోరారు నిమజ్జనం రోజు పిల్లలు మహిళలు లేకుండా సాయంత్రం 6 గంటల లోపు నిమజ్జనం చేయాలని ప్రజలకు తెలియజేశారు



# తెలుగురైతురధయాత్ర సాక్షిగామార్కెట్ యార్డ్, కోఆపరేటివ్ చైర్మన్ ల ప్రమాణ స్వీకారోత్సవం.







**ఆత్మకూరు,25,,ఆగస్టు, పల్లెవెలుగు,** తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిననామినేటెడ్ పదవులు పంపిణీ లో భాగంగా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బొడ్డ రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాలతో నామినేటెడ్ పదవులకు ఎన్నికైన తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను ఎంపిక చేసిన బుడ్డ రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆత్మకూరు మార్కెట్ యాడ్ ప్రాంగణంలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాల నిర్వహించారు. ముందుగా నంద్యాల సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ రైతు రథయాత్ర కొనసాగించి మేళతాళాలతో ఊరేగింపుగా మార్కెట్ యార్డుకు చేరుకోవడం జరిగింది. వేదిక ను అలంకరించిన శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైన వంగాల వెంకటకృషా?రెడ్డి, వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, ఆత్మకూరు కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ షాబుద్దీన్, బండి ఆత్మకూరు మండలం పరమటూరు కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ సాయిబాబా రెడ్డి, వెలుగోడు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మండల శివశంకర్ రెడ్డి, రేగడ గూడూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ముల్లా బషీర్, మహానంది మండలం గోపవరం కోఆపరేటివ్ చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి తిమ్మాపురం కోపరేటివ్ సొసైటీ చైర్మన్ వెంకటరంగయ్య,

ఏ కోడూరు కోపరేటివ్ సొసైటీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, మరియు డైరెక్టర్లు వేదికని అలంకరించి రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది, ఈ సందరరేగా శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం అధికారంలో లేనప్పుడు పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన నాయకులను కార్యకర్తలను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని వారికి పదవులు పంపిణీ చేయడంలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చినందున నేడు నెరవేర్చుకోవడం జరిగిందని తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధిలో కార్యక్రమంగా శ్రీశైలం నియోజకవర్గం లో నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆత్మకూరు పట్టణ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న

నా శ్రమ నా సేవలు ప్రజలు గుర్తు, శిల్ప చక్రపాణి రెడ్డి తన అనుచరులు అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏ సంఘటనలు జరగకపోయినప్పటికీ, బుడ్డ రాజశేఖర్ రెడ్డి మీద బురదల్లే ప్రయత్నం చేస్తూ తెలుగుదేశం పార్టీని నా యొక్క గుర్తింపును ప్రజల్లో చులకన చేయాలనే భాగంతో ఎన్ని కుట్రలు కుయుక్తులు

## మండలంలో సొసైటీల కమిటీ ఎంపిక





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలోని రెండు సొసైటీలకు కమిటీలను నియమిస్తూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.ఆత్మకూరులో సోమవారం జరిగిన మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరెక్టర్లతోపాటు మహానంది మండలం తిమ్మాపురం, గోపవరం సింగిల్ విండో కమిటీల చైర్మన్లను, డైరెక్టర్లను ఎంపిక చేసిన ప్రమాణ స్వీకారం చేయించారు. గోపవరం సొసైటీ చైర్మన్ గా గంగవరపు ఉమామహేశ్వరరెడ్డి, డైరెక్టర్లుగా వంగల లక్ష్మిరెడ్డి,

సంపంగి సుబ్బయ్యలను ఎంపిక చేశారు.అలాగె తిమ్మాపురం సొసైటీ చైర్మన్ గా నూలు చిన్న పాండురంగస్వామి,డైరెక్టర్లుగా ఈశ్వరయ్య, రాంపుల్లయ్య యాదవ్ లను ఎంపిక చేసి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.అలాగే ఆత్మకూరు మార్కెట్ యార్డు కమిటీ సభ్యులుగా మారెడ్డి కూమారి, లాలమ్మ లు ఎంపిక అయ్యారు.వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పదవులు స్వీకరించిన వీరు గ్రామాలకు చేరుకోగా తెలుగు దేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డితో పాటు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు, అభిమానులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.





## అంబేద్కర్ భవనం, జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకై కదం తొక్కిన దళితులు



### భారీగా దళితుల ఐక్యత ప్రదర్శన మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన దళిత నేతలు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 25** ఎమ్మిగనూరు పట్టణంలో.. దళితుల కోసం ప్రభుత్వం కేటాయించిన భూమిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. రెండు కోట్లు నిధులు మంజూరు చేయాలని, అలాగే ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్: 153/2012 ఆమోదం మేరకు రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా డివైడర్ నందు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం పార్టీలకతీతంగా దళిత,బహుజనులు, దళిత ప్రజా సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఐక్యత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఎంపీడీవో కార్యాలయం నుండి బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సోమప్ప సర్కిల్, వైయస్సార్ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని దళిత, బహుజనులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి అందజేశారు. ఈ సందరరేగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవ సహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదె న్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, మాల మహానాడు నాయకులు మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మధుబాబు,బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు సంకుల మహాలింగప్ప లు మాట్లాడుతూ.డా.బి.ఆర్. అంబేద్కర్ భవనంనకు కేటాయించిన స్థలంలో మున్సిపల్ స్థలంగా బోర్డు వేయడం సరికాదన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణం కోసం మున్సిపల్ తీర్మానం ఆమోదించి జిల్లా కలెక్టర్ కు పంపి 13 ఏళ్లు గడుస్తున్నా... విగ్రహం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. కలుగొట్ల రోడ్డులో విస్తరించిన జగ్జీవన్ రామ్ కాలనీకి ముఖద్వారం ("ఆర్చి") నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేస్తూ.2020లో స్పెషల్ ఆఫీసర్ కౌన్సిల్ ఆమోదం తెలిపిన ప్పటికి ఐదేళ్లు గడుస్తున్నా.జాప్యం చేయడం ముమ్మాటికి వివక్షతేనన్నారు. దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరి ట ఎమ్మిగనూరు పట్టణంలో సంజీవయ్య నగర్ గా రూపుదిద్దుకున్నప్పటికీ ఇంతవరకు బోర్డు ఏర్పాటు చేయలేదని ఆవేదన చెందారు. దళితుల న్యాయమైన సమస్యలపై స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ భవనానికి రెండు కోట్లు నిధులు కేటాయింపు, జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్నారు. విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తా మల్లెల

అంబేద్కర్ భవనం నిర్మాణానికి నిధులు కేటాయింపు, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు అంశాలను ఎమ్మెల్యే డా.బి.వి. జయ నాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, డా.బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తన సౌజన్యంతో దాతగా అందజేస్తానని టిడిపి నాయకులు, ఏఐసిసి రాష్ట్ర కార్యదర్శి డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు





దళిత నేతలకు ఈ సందరరేగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహాదేవ్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకులు కె.యం.ఉసేనప్ప,మాల సత్య, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, రుద్రాక్షల బజారి, పూలే, అంబేడ్కర్ ఐడియాలజీ కో-ఆర్డినేటర్ ఏసీ దేవదానం,వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు గుడికల్ బోయ శ్రీనివాసులు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యస్.రాజు, కనకవీడు రాజు, కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, సప్పోగు తిమ్మన్న, సుమాల రాజు, జై భీమ్ మాల రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ కె సిబ్బందితో వ్యవసాయ సమీక్ష సమావేశం - ఏవో ఎస్ సరిత



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 25** నందవరం లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ అధికారి ఎస్ సరిత ఆర్.ఎస్.కె సిబ్బందితో వ్యవసాయ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఆర్.ఎస్.కె సిబ్బందితో ఈ పంట మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి చర్చించడం జరిగింది, పంట సాగుచేసిన ప్రతి రైతు యొక్క వివరాలు ఈ పంట నందు నమోదు చేయాలని తెలియజేశారు, పిఎం కిసాన్ కి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతా ఇన్ యాక్టివ్ మరియు బ్యాంకు ఖాతాలకు లకు ఎన్ పి సి ఐ లింకు లేని రైతులకు తెలియజేసి వారిని బ్యాంకునకు వెళ్లి లింకు చేసుకునేలా చేయాలని తెలిపారు.నానో యూరియా మరియు డిఏపి గురించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు వీటిని పిచి కారి చేయడం వలన భూమి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు మరియు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది వి ఏ ఏ, వి హెచ్ ఏ మరియు ఎంపీఈవోలు పాల్గొన్నారు

## వినాయకుని నిమజ్జనాలపై సమీక్ష ఇన్చార్జి తహసిల్దార్ గంగయ్య



**రాజుపాలెం మండలం ఆగస్టు 25 పల్లె వెలుగు** గ్రామాలు ప్రాంతాల నుంచి తరలించే వినాయకుని నిమజ్జనాలపై ప్రతిష్ట ఏర్పాట్లు చేసినట్లు ఇన్చార్జి తహసిల్దార్ గంగయ్య తెలిపారు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో విద్యుత్ శాఖ పోలీస్ మెడికల్ ఫైర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు వినాయకుని నిమర్జనాల కోసం వెళ్లాలా టంగుటూరు వెలవలి గ్రామాల దగ్గర్లో ఉన్న కుందునది వంతెనల పై నుండి నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశామన్నారు అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులతో టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు నిమజ్జనం రోజున ఎలాంటి అపస్తృతులు జరగకుండా సజావుగా నిమజ్జనాలు జరిగేటట్లుగా చూడాలన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ మనోహర్ రెడ్డి రాజుపాలెం ఎస్సై వెంకటరమణ ఇఓపిఆర్డి శాకీర్ అలీ ఖాన్ మండల విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు మెడికల్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు

## కడపలో విస్తృత స్థాయి సమావేశం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 25** కడప నగరంలోని హరిత హోటల్లో జరిగిన పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కడప పార్లమెంట్ కమిటీ ప్రతిపాదనల పరిశీలకుడిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడప పార్లమెంట్ మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ నియామకాలు చేపట్టబడ్డాయి. ఈ సందరరేగా జోనల్ ఇంచార్జ్ బీదా రవిచంద్ర , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి , కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మ చౌదరి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, కడప జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలి.

**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 25 (** ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతము బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు పర్చాలి రాజ్యాంగం లో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లను చేర్చాలి. అని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈ సందరరేగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని అన్నారు.రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని,వెనుకబడిన వర్గాలకు ఆర్థిక,రాజకీయ,సామాజిక సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని అని మండిపడ్డారు.విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని,అందుకే బీజేపీ బీసీ రిజర్వేషన్లను పక్కన పెట్టాలని,బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ల గురించి మాట్లాడకుండా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మత ప్రతిపాదికన ప్రజలను విభజించడం కోసం రిజర్వేషన్లను మతానికి పరిమితం చేస్తున్నారని విమర్శించారు.చట్ట సవరణ చేసి భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని,ఆ దిశగా బీసీ రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని ఆయనడిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాట పురిటిగడ్డ తెలంగాణలో బిజెపి విభజన,విద్వేష రాజకీయాలను తెలంగాణ సమాజంఅంగీకరించదు.రాష్ట్రంలోని బిజెపి నాయకులు సైతం బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని వెంటనే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తున్నదని అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పై పై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.మోసపురిత కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వీడి,తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు.

పల్లె వెలుగు
మంగళవారం 26-08 -2025

## బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గాల సమావేశం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 25** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం స్థానిక ప్రైవేట్ హాల్ నందుఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గాల సమీక్ష సమావేశం ఎమ్మిగనూరు అసెంబ్లీ ఇంచార్జి అంద్రి బంగారప్ప ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిందనురు నాగరాజు అదేవిధంగా మరొక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణకర్నూలు జిల్లా అధ్యక్షులుగుదిపి సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు బోయ రవి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన చిందనూరు నాగరాజు మాట్లాడుతూ దేశంలో ఒక క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక జాతీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ యొక్క గొప్పతనాన్ని కార్యకర్తలకు వివరిస్తూ పార్టీలో చాలా క్రమశిక్షణ కలిగినటువంటి కార్యకర్తలకు పార్టీ ఏం చేయడానికి అయినా సిద్ధంగా ఉందని అక్కడున్న కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరిగింది. మంత్రాలయం మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గాల కమిటీ, మండలాల కమిటీల గురించి యాకోబు అంద్రి బంగారప్ప లను వివరాలు అడిగి తెలుసుకుని భవిష్యత్తులో సెక్టర్ కమిటీ,బూత్ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని నియోజకవర్గాల కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగింది. మంచాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో మనం ఒక గుర్తింపు పొందిన నాయకులుగా నిలబడాలంటే పనిచేయాలని ఎవరు చెప్పింది నమ్మకూడదని భారత దేశంలో ఎక్కువగా ఆదరణ ఉన్న పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని తెలియజేశారు. దేశపు జాతీయ పార్టీలలో అతిపెద్ద మూడో జాతీయ పార్టీ గుర్తింపు పొందిన బహుజన పార్టీలో మనం పనిచేస్తున్నామని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ కమిటీ నాయకులు, రాజు, ప్రశాంత్, బాలు, అనుమన్న,గుల్లమొరుసు రాజు, రాజేష్, ఫిలిప్ మరియు మంత్రాలయం నియోజకవర్గ నాయకులు గుదిపి బంగారప్ప, సుధ, భాస్కర్, ఏసన్న, ఈరన్న, సామెల్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముద్దనూరు డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లు తో సమావేశం

## ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను రైతులకు అమ్మాలి.



**ముద్దనూరు ఆగస్టు 25 పల్లె వెలుగు** ముద్దనూరు మండలంలోని యమ్.పి.డి.ఓ కార్యాలయ సభాభవనంలో ముద్దనూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల డీలర్లు తో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజన్ డిఎస్పీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా ,రైతులకు సమస్య రాకుండా యూరియా పంపిణీ చేయాలి అన్నారు.ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం వ్యాపార లావాదేవీలు కొనసాగించాలి అన్నారు.ఎటువంటి సమస్యలు రాకుండా వ్యాపార లావాదేవీలు కొనసాగించాలి అన్నారు.ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే యూరియా అమ్మాలి అన్నారు.సి.ఐ దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు యూరియా ను అమ్మాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడి ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా డిబిటి పద్ధతిలో ఎంటర్ చేసి రైతులకు యూరియా అమ్మకాలు కొనసాగించాలి అన్నారు.ప్రతి దుకాణం ముందర ప్రభుత్వం నిర్దేశించిన ధరకే యూరియా అమ్మడం జరుగుతుంది అని బ్యానర్ కనపడేవిధంగా పెట్టాలి అన్నారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసి పెట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు స్టాక్ రిపోర్ట్ అందించాలి అన్నారు.డిబిటి పద్ధతిలో ఎరువులను అమ్మాలి అన్నారు.ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ యస్.మధు సుధనరెడ్డి మాట్లాడుతూ వ్యాపార లావాదేవీలు చేసే విధానంలో అవగాహన కల్పించారు.ఓ పారం ఇంక్లూజన్ చేసుకుని వ్యాపార లావా దేవీలు కొనసాగించాలి అన్నారు. ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి అన్నారు.తదుపరి ఈకార్యక్రమంలో సింహాద్రిపురం మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ బయో ఎరువుల గురించి చర్చించినారు.అనుమతి కలిగిన వాటిని మాత్రమే విక్రయించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తొండూరు వ్యవసాయ అధికారి కె. రాజు, ఆత్మ బిటియం ఐ,రవి కుమార్ రెడ్డి ,ఏటీఎం తరుణ్ కుమార్ రెడ్డి అగ్రి ల్యాబ్ ఏ ఈ ఓ లు యమ్. రామ మోహన్ రెడ్డి,భార్గవ్ రెడ్డి మరియు నాలుగు మండలాల డీలర్లు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**ముద్దనూరు ఆగస్టు 25 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం లోని ఎరువుల దుకాణాల్లో ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మరియు సిఐ.కె.దస్తగిరి సంయుక్తంగా కలసి ఆకస్మిక తనికీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సంధరరేగా ఏడీ ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా ను కృత్తిమ కొరత సృష్టించకుండా చూడాలని కోరారు.అలాగే యూరియా ను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలి అని కోరారు.డిబిటి మిషను లో రైతుల వివరాలు ఎంటర్ చేసి యూరియా బస్తాలు రైతులకు ఇవ్వాలి అన్నారు.అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.టెక్నికల్ ఏవో మధు సుధనరెడ్డి మాట్లాడుతూ స్టాక్ వివరాలను పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలి అన్నారు.ఇన్వాయిస్ లు పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి అన్నారు.ప్రతి రోజు ఎరువుల అమ్మకాల వివరాలను ఏవో కార్యాలయానికి అందించాలని తెలిపారు.ప్రతి ఒక రైతు ఎరువులు కొన్న తర్వాత నగదు బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు డీలర్లు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకల్లో ఎలాంటి అంతరాయం కలుగకుండా భద్రత చర్యలు చేపట్టాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** వినాయక చవితి వేడుకల సందరరేగా విగ్రహాల ప్రతిషా'పన నుండి నవరాత్రుల అనంతరం నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష'మైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.ఈ నెల 27వ తేదీ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు, నిమజ్జన కార్యక్రమాలపై ఐడిఓసి కార్యాలయంలో

రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, దేవాదాయ, అగ్నిమాపక, విద్యుత్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి పండుగ వేడుకలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండపాలకు విద్యుత్తు సరఫరాకు, మైకు ఏర్పాట్లుకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలని సూచించారు.లూజు విద్యుత్తు వైర్లు వాడరాదని, ఎంసిబి వేయాలని, వేలాడే విద్యుత్తు తీగల నుండి వైర్లు ఏర్పాటు ద్వారా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మండపాల వద్ద వ్యర్థాలు వేసేందుకు అనువుగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్తు తీగల క్రింద విగ్రహాలు ఏర్పాటు వల్ల విద్యుత్తు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు,నిమజ్జన ఉత్సవాలు జరగాలని అన్నారు. నిమజ్జన రోజున అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటుతో. పాటు మహాదేవపూర్, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబా ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు అంబులెన్స్ సేవలు వినియోగించడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం వద్ద విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. అన్ని మండలాలలో నిమజ్జనానికి నీటి వనరులను గుర్తించాలని, నిమజ్జనం చేయడానికి అనుమతి ఉన్న ప్రదేశంలో నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేష్ శోభా యాత్ర సందరరేగా క్రమ సంఖ్యలో వెళ్ళడానికి అనువుగా నంబర్లు కేటాయించాలన్నారు. మండపాల ఏర్పాటును పోలీస్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.శోభాయాత్ర సందరరేగా రహదారుల పై గుంతలకు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో గతంలో కూడా సహృదాపే వాతావరణంలో ఈ వేడుకలు జరుగాయని, ఈ దఫా అదే సూార్తితో మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్తు, క్రేన్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలతో ప్రజలు 53 దరఖాస్తులు అందచేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అందచేసిన వినతులను పారదర్శకంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారి తమ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించి నివేదిక అందచే యాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన 53 దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐని కలిసి శుభకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు


**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం నూతన సర్కిల్ ఏర్పడి మెదటి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సిహెచ్.కరా?కర్ రావు ని సోమవారం మండల పార్టీ అధ్యక్షులు మోతె కరా?కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతె కరా?కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, నాయకులు గంజి జన్నయ్య, బైరగాని కుమారస్వామి, ఆరే సాంబరెడ్డి, రాందాస్ రాజు, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉడుత సాంబయ్య, పిరాల దేవేందర్ రావు, పిన్నింటి శ్రీనివాసరావు, మామిండ్ల సాంబయ్య, చీటీ శంకర్ .అంజద్, గాజర్ల చింటూ ఉన్నారు



## జిల్లా ఎస్ ఎస్ టి లోకదలత్ అతథారిటీ జడ్జి కి చట్నీహళ్లి స్మశాన వాటిక గురించి వినతి పత్రం జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 25** జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ నేడు మంత్రాలయానికి విచ్చేసిన ఎస్సీ ఎస్టీ లోకాదళత్ జడ్జి లీలా వెంకట శేషాద్రి ని కలిసి ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చట్నహళ్లి గ్రామం నందు 9, %దీజ% కులాలు %ంవతీజవ అబఎఎవతీం% 125,126 3:50 ఎకరాలులో ఉన్న స్మశాన వాటికను వదిలేసి, 9,%దీజ% కులాలు కులవివక్షతతో అక్రమంగా, చట్నీహళ్లి గ్రామ మాదిగలు ఇళ్ళ ముందున్న %ంవతీజవ అబఎఎవతీం% 113,114లో అక్రమంగా ఖననం చేస్తున్నారు. మాదిగలు స్మశాన వాటికకు రోడ్డు వేయాలని ఉద్యమం చేస్తే, 45 లక్షల రూపాయలు కర్నూలు జిల్లా కలెక్టర్ విడుదల చేస్తే,రోడ్డు వేయకుండా ఆదోని %ంబఎ ఏశీశ్రీశ్రీవష్వతీ% ఆపడం జరిగింది. వెంటనే స్మశాన వాటికకు రోడ్డు వేయించి 9, బీసీ కులాల వివక్షత చూపించి,దాడి చేశారని 51 మంది బిసి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైతే, ఆధారాలు ఉన్నప్పటికీ రాజకీయ నాయకులు మాటలు నమ్మి కావాల్సిగా ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు ఫాల్స్ చేయడం జరిగింది. ఈ ఎస్సీ ఎస్టీ కేసును %=వ-శీజూవఅ% చేసి, 50 మంది బీసీలు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది. సానుకూలంగా స్పందించి దీనిపైన చర్యలు తీసుకుంటానని మాట ఇవ్వడం జరిగింది. లేకపోతే చట్నీహళ్లి ఉద్యమాన్ని త్వరలో మహా ఉద్యమంగా ప్రకటిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షుడు గాడిమోడి నరసింహులు,చెట్నహళ్లి గ్రామస్తులు దానియేలు, నరసింహులు, ప్రసాదు, గోవిందు రాముడు, హెల్పింగ్ హ్యాండ్స్ కోశాధికారి బండారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగుల హక్కులపై అన్యాయం

### నకిలీ వైద్య ధ్రువపత్రాలపై దర్యాప్తు డిమాండ్



**నందవరం, పల్లె వెలుగు ఆగస్టు 25** కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వైసీపీ రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి , నందవరం మండలంలో వికలాంగుల సమస్యలను సమీక్షించారు. ఈ సందరరేగా వారు వికలాంగులకు పెన్షన్ నిలిపివేత, నకిలీ ధ్రువపత్రాల ఆరోపణలపై ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ వైద్య బృందాల ద్వారా 60%, 80%, 100% వికలాంగత్వం ఉన్నట్లు ధ్రువీకరించబడిన వందలాది మంది వికలాంగులు, ఆ ధ్రువపత్రాల ఆధారంగా ప్రభుత్వ పెన్షన్లు, ఉపాధి అవకాశాలు, వైద్య సదుపాయాలు, గృహాలు మరియు ఇతర సంక్షేమ పథకాల ద్వారా సాయం పొందుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే తాజాగా కూటమి ప్రభుత్వం అకస్మాత్తుగా వారికి కొత్త నోటీసులు పంపించి, గతంలో ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లవని పేర్కొని, కొత్తగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆదేశించింది. కొత్త ధ్రువపత్రాలు రాకముందు పెన్షన్లు నిలిపివేయడం వల్ల వికలాంగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి తెలిపారు. "గతంలో ప్రభుత్వ డాక్టర్లు, అధికారుల సమక్షంలో చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఈ ధ్రువపత్రాలు జారీ చేయబడ్డాయి. ఇప్పుడు ఆ పత్రాలను చెల్లవని చెప్పడం వెనుక ఉద్దేశ్యం ఏమిటి? గతంలో ఇచ్చినవి తప్పుడు అయితే అప్పటి డాక్టర్లపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలి. లేకపోతే ఇప్పుడివ్వబడుతున్న ధ్రువపత్రాలు సరైనవని ఎవరూ నమ్మరు" అని గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి హక్కులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నందవరం మండల సబ్ఇన్స్పెక్టర్ (%వా×%) కి గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదులో ప్రభుత్వ వైద్యులు జారీ చేసిన పాత సర్టిఫికెట్లను నకిలీగా ఎందుకు పేర్కొంటున్నారు? ఈ నిర?యం వల్ల ఎన్ని కుటుంబాలు నష్టపోతున్నాయి? వంటి కీలక అంశాలను వివరించారు. పెన్షన్ నిలుపుదలతో పాటు కొత్త సర్టిఫికెట్లు పొందే ప్రక్రియలో వికలాంగులు మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని బాధితులు తెలిపారు. కొత్త వైద్య పరీక్షల కోసం ఆస్పత్రుల వద్ద పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి రావడం, ప్రయాణ సౌకర్యాల లోపం, పరీక్షల కోసం ఎక్కువ సమయం వేచి ఉండడం వంటి సమస్యలు వారు ఎదుర్కొంటున్నారని వివరించారు. వికలాంగులు తమ ప్రాథమిక హక్కులు కోల్పోతున్న

ఈ తరుణంలో ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని నాయకులు పేర్కొన్నారు. "ఇలాంటి నిర్లక్ష్యం వికలాంగులపై మరింత అన్యాయం చేస్తుంది. సంక్షేమ పథకాలు వారికి అండగా ఉండాలి కానీ, ఈ విధానాలతో వారిని అవమాన పరుస్తున్నారు" అని గడ్డం లక్ష్మీ నారాయణ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు చాంద్ భాషా నందవరం మండల కార్యదర్శి బోయ వెంకటేష్, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొని బాధితులకు మద్దతుగా నిలిచారు. వారు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని, కొత్త ధ్రువపత్రాల కోసం విధిస్తున్న ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఇండస్ట్రియల్ హబ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకురావాలి

**- మైలారం గుట్టల్లో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి పనులను రెవెన్యూ, పరిశ్రమల శాఖ, పోలీసు అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- వ్యాపారవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఎమ్మెల్యే..**

**- 187 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు..**



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం మైలారం గ్రామ శివారులోని గుట్టల్లో 187 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ హబ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఔత్సాహిక పెట్టుబడిదారులు ముందుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.సోమవారం రెవెన్యూ, ఇండస్ట్రీయల్, పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి మైలారం గుట్టపై జరుగుతున్న ఇండస్ట్రియల్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జీఎస్సార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మైలారం రెవెన్యూ శివారులోని 204/1 ,205/1 సర్వే నెంబర్ లలో మొత్తం 187 ఎకరాలు భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూమి దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు స్థలం కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎంపీల సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం, ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఇండస్ట్రీస్ పార్క్ కొరకు 60 ఎకరాల్లో 197 ప్లాట్లు కేటాంచడం జరిగిందన్నారు. స్క్వేర్ ఫీట్ రూ.1600 లకు టెండర్ కూడా త్వరలోనే ఓపెన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారవేత్తలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ కు 40 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయంకు 10 ఎకరాలు, సైనిక్ స్కూల్ కు 20 ఎకరాలు, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కు 15 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే రోడ్డు పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేశారని మరో రూ.15 కోట్ల నిధులు సమకూర్చుతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు ఉన్నారు.

## రేషన్ డీలర్లకు గౌరవ వేతనం వెంటనే ప్రకటించాలి

**ఐదు నెలల కమిషన్ను, పాత బకాయిలను విడుదల చేయాలి**

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ల స్వామి గౌడ్, నిమ్మల భద్రయ్య**



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 25** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భత్తుల రమేష్ బాబు పిలుపుమేరకు డీలర్ల సమస్యలపై ఐదు నెలల కమిషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అంతే కాకుండా ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినటువంటి ఐదువేల గౌరవ వేతనం అలాగే 300 కమిషన్ను పెంచాలని సెప్టెంబర్ 5వ తారీఖు లోపు పాత బకాయిలను గాని మేనిఫెస్టోలో పెట్టినటువంటి గౌరవ వేతనం గాని కమిషన్ గాని పెంచకపోతే సెప్టెంబర్ ఐదో తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు బందు పాటించడం జరుగుతుందని అలాగే మా యొక్క డిమాండ్లు1. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్ గా గుర్తించి మరిన్ని నిత్యవసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలని2. దుమ్ము దులితో తరచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలని3. బియ్యందిగుమతిచార్జీలను ప్రభుత్వమే భరించాలి4. రేషన్ డీలర్ చనిపోతే రేషన్ డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు 30000 చెల్లించాలి5. గత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలి6. గోదాముల నుండి భారీ ఆన్లైన్లో వేయింగ్ కాంట( లారీ తూకం వేసి) ద్వారా రేషన్ షాపులకు సరుకులను సరుకుల పంపిణీ జరిగేలా గోదాం ప్రాంగణంలో శాశ్వతం ప్రతిపాదికన వే బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.7. పోర్టబుల్టి సిస్టం వచ్చినందున విధానాన్ని నిలుపుదల చేసి కొత్త షాపుల ఏర్పాటు రద్దు చేయాలి.8. కరోనాతో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలి.9. ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి చేపట్టే ఆథరైజేషన్ రెన్యువల్స్ ను ఇలాంటి రెన్యువల్స్ లేకుండా శాశ్వత ప్రతిపాదికన కొనసాగించాలి.10. గోదాముల నుండి రేషన్ దుకాణాలకు వచ్చేసరికి బియ్యం తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున తరుగుదల కింద 2% శాతం బియ్యం కోటాను అదనంగా అందించాలి11. రేషన్ దుకాణాల యొక్క అద్దెను ప్రభుత్వమే భరించాలి.12. ఈనెల కమిషన్ ను ఆనిలలో ఇవ్వగలరు.(2,3 నెలలుగా కమిషన్ రావాలి, కానీ రావడం లేదు)13. హైదరాబాదు నగరంలో "రేషన్ భవన్ నిర్మాణానికి" 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలి14. రేషన్ డీలర్లతో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖపరమైన పదోన్నతులను కల్పించి వారి సేవలను వినియోగించుకోవాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రమేషు, ఉపాధ్యక్షులు: సుధమల్ల బాలకిషన్, కొత్తపెల్లి పద్మ, సహాయ కార్యదర్శులు: రాకల రమేష్ బాబు, నరసయ్య, ముఖ్య సలహాదారులు బొచ్చు లక్ష్మి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు: మంద నరేష్, దార్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వైద్య ఆరోగ్య శాఖలో 'డాక్టర్' కొలువులకు నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వైద్యారోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న 185 వైద్యుల పోస్టుల భర్తీకి తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాల్లో సేవలు అందించేందుకు ఈ నియామకాలను ఒప్పంద పద్ధతిలో చేపట్టనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, మొత్తం 185 పోస్టులలో 155 పోస్టులను ఎంబీబీఎస్ అర్హత కలిగిన అభ్యర్థులతో భర్తీ చేయనున్నారు. మిగిలిన 30 పోస్టులను స్పెషలిస్టు వైద్యుల కోసం కేటాయించారు. ఈ స్పెషలిస్టు ఖాళీలలో 14 చిన్న పిల్లల వైద్యుల (పీడియాట్రిషియన్) పోస్టులు, 3 గైనకాలజిస్టు పోస్టులు, 13 టెలిమెడిసిన్ హబ్ పోస్టులు ఉన్నట్లు ప్రభుత్వం తమ ప్రకటనలో వివరంగా తెలిపింది.

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘానికి బజ్జూరి చంద్రమౌళి యొక్క సేవలు మరువలేనివి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 25** మొగుళ్లపల్లి మండల సీనియర్ డీలర్ బజ్జూరు చంద్రమౌళి సంవత్సరీకంలో పాల్గొన్న మొగుళ్లపల్లి మండల డీలర్లు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ కీర్తిశేషులు చంద్రమౌళి రేషన్ పంపిణీ విధానం పుట్టినప్పటి నుండి ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మోట్లపల్లి గ్రామంలో సేవలందించాడని అంతేకాకుండా డీలర్ల సమస్యలను పరిష్కరించుటలో ముందుండి చేదోడు వాదోడుగా డీలర్లకు సహాయం చేస్తూ ముందుండి సమస్యలను పరిష్కరించేవాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు అంతేకాకుండా ఆయన లేని లోటు మాకు కనిపిస్తుందని ఆయన వారసత్వంగా సేవలందించేందుకు తన కుమారుడైన బజ్జూరి వేణు చంద్రమౌళినీ మైమరిపించే విధంగా పేరు తెచ్చుకోవాలని. అంతేకాకుండా చంద్రమౌళి ఆత్మ ఎక్కడ ఉన్న గాని శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని వేడుకుంటు ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుధమల్ల బాలకృష?, జిల్లా కోశాధికారి గడ్డం రాజేందర్, సహాయ ముఖ్య సలహాదారు బొచ్చు లక్ష్మి ప్రభాకర్, కమిటీ సభ్యులు మంద నరేష్, దార్ల అశోక్ పాల్గొన్నారు.

## అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్ధంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నాం :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** నిరంతర కృషి, కేటాయించిన లక్ష్య సాధనకు కృషి చేయడం ద్వారా మన జిల్లాకు గౌరవం లభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వెనుకబడిన జిల్లాల ప్రగతికి నీతి ఆయోగ్ ప్రకటించిన యాస్పిరేషన్ బ్లాకు సంపూర?త అభియాన్ కార్యక్రమంలో మన జిల్లాకు రాష్ట్ర స్థాయిలో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన సందర్భంగా అధికారులకు, సిబ్బందికి అవార్డుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకున్నామని, ఇదే కృషి కొనసాగిస్తే బంగారు పతకం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పని చేసిన సిబ్బందిని, అధికారులను అభినందించారు. మన జిల్లా యాస్పిరేషన్ నుండి ఇన్స్పిరేషన్ జిల్లా కావాలని ఆయన తెలిపారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర?త అభియాన్ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై నూరు శాతం సంపూర?త సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. పలిమెల, మహా ముత్తారం మండల బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాకులలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. నీతి ఆయోగ్ బృందాలు చేసిన సమీకరణాల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో మన జిల్లా ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేశారని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అవార్డు మనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఆ దిశగా ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో జిల్లా అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు.అనతరం ఆయా విభాగాల అధికారులకు సిబ్బందికి మేమేంటోలు, ప్రశంషా పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీఓ బాబూరావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డిఆర్డీఓ బాలకృష?, డీఈఓ రాజేందర్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబు రావు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, ఆయా బ్లాకు మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివలింగ నందీశ్వరుని ప్రతిష్టాపనకు దాతలు నగదు అందుచేత




**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రానున్న కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ ప్రతిష్టాపన పూజా కార్యక్రమానికి విశాఖపట్నంలో నివాసం ఉంటున్న గణపురం వాస్తవ్యులు తాళ్లపల్లి కిరణ్ మై. రాజన్న. దంపతులు 1,50,000 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ గారికి అందజేయడం జరిగింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న కార్తీకమాసంలో నవగ్రహ శివలింగ నందీశ్వరుని ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అని తెలిపారు.

## మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న మట్టి గణపతులను, మట్టి పతులు పూజించాలన్న వాల్ పోస్టర్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగకు 4 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష?, కాలుష్య నియంత్రణ మండలి ఎ ఈ సుభాష్ నాయక్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫోటో భవన్ ఏర్పాటుకు సహకరిస్తా

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి ఆగస్టు 25 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ కొరకు ఫోటో భవన్ ఏర్పాటుకు సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్స్ లో జరిగిన భూపాలపల్లి జిల్లా ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియో గ్రాఫర్స్ వెలేరే అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే కు పలువురు ఫోటోగ్రాఫర్లు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇటీవల చనిపోయిన పలువురు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. నూతన కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్ల కొరకు అవసరమైన ఫోటో భవన్ జిల్లా కేంద్రంలో నిర్మించడానికి తన వంతుగా సహకరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఫోటోగ్రాఫర్ల కుటుంబ సభ్యుల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు మరియు వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



## గత రెండు రోజుల ముందు షోకాస్ నోటీసులు అందుకున్న దుకాణంలోనే నకిలీ ఎరువులు వెలుగులోకి..

**ఎరువుల బస్తాలతో కలెక్టరేట్ ముందు రైతుల నిరసన..**

**నాగర్ కర్నూల్ (పల్లె వెలుగు దినపత్రిక):** నాగర్ కర్నూల్ జిల్లా(%చీఖస్త్రుఖతీఎబతీఅశీశ్రీ ఱఅఆర్‌తీఱఅష్%)లో నకిలీ ఎరువులు అంటగట్టారని రైతులు కలెక్టరేట్ ముందు ఎరువుల బస్తాలతో నిరసన తెలిపారు. ఈ ఘటన సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన కొందరు రైతులు జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ పరిసరాల్లో ఉన్న నాగార్జున ఫర్టిలైజర్ దుకాణంలో ఎరువుల బస్తా కొనుగోలు చేశారు. నాణ్యమైన డిఏపి ఎరువు బస్తా ధర తీసుకున్న ఫర్టిలైజర్ దుకాణదారు నాసిరకమైన తేలికపాటి బరువు గల ఎరువులను అంటగట్టారని పొలం వద్దకు తీసుకువెళ్లి బస్తా ఓపెన్ చేశాక ఈ బండారం బయటపడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితమే రైతులకు యూరియా బస్తాల పేరుతో ఓల్డ్ స్టాక్ ఎరువులను బలవంతంగా అంటగాడుతూ యూరియా బస్తా కూడా అధిక ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న విషయంలో వార్తలు ప్రసారం కావడంతో అధికారులు శోకాస్ నోటీసులను జారీ చేశారు. షోకాస్ నోటీసులకు వివరణ ఇవ్వకముందే ఈ నకిలీ ఎరువుల విషయం బయటపడటం విశేషం. ఇదే విషయంపై స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అందుకే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. మీడియా ముందు తమ గోడు వెళ్ళబోసుకుంటున్న క్రమంలోనే నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ఎరువుల దుకాణడారు ఓ మధ్యవర్తికి ఫోన్ చేసిన వెంటనే కలెక్టర్కు ఫిర్యాదు ఇవ్వకుండానే ఎరువుల బస్తాలను తిరిగి ఆటోలో వేసుకొని వెణుతిరిగారు. భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి తన దుకాణంలో కొనుగోలు చేసిన ఎరువులు అన్ని నకిలీవే అయి ఉంటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# టాస్క్- ఆధ్వర్యంలో కల్వకుర్తి కి స్కిల్ సెంటర్



**కల్వకుర్తి ఆగస్టు 25పల్లె వెలుగు దినపత్రిక**రాష్ట్ర గౌ.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియుఐటీ శాఖామాత్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గార్ల ఆదేశాలతో...నాగర్ కర్నూల్ గౌ.%వీా ఐతీ%. మల్లు రవి గారు మరియు స్థానిక గౌ.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి చొరవతో..కల్వకుర్తిలో పట్టణ కేంద్రంలో టాస్క్(తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న నూతన స్కిల్ సెంటర్‌లిస్థల పరిశీలనకై కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పర్యటించిన %బూాఖ% బృందంటాస్క్- సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా గారు,మరియు %బూాఖ-జ.ా.ా% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఈ స్కిల్ సెంటర్ ద్వారా స్థానిక యువతకు కంప్యూటర్ శిక్షణ, టెక్నికల్ కోర్సులు, పరిశ్రమలకు సంబంధించిన ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చి,స్వయం ఉపాధి అవకాశాలకు అందించేందుకు,ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ సెంటర్ ఏర్పాటు చేయనుందని,ముఖ్యంగాకంపెనీల అవసరాలు తెలుసుకొని విద్యార్థులను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,నియోజక వర్గ గ్రామీణ ప్రాంతాల యువతకు మంచి అవకాశాలు కల్పించడమే కల్వకుర్తి లో ఏర్పాటు చేయబోయే స్కిల్ సెంటర్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు...వీరితో పాటుఈ కార్యక్రమంలో...టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి,15వ వార్డు మాజీ కౌన్సిలర్ షానావాజ్ ఖాన్ రజియా బేగం గారు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి,రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,గణేష్,శ్రీపతి,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ కు డీకే అరుణ దొంగ ఓట్లపై సవాల్



**పల్లె వెలుగు దినపత్రిక**తెలంగాణలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన 8 స్థానాలు దొంగ ఓట్ల వల్లే వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారాన్ని రేపాయి. ఆయన ఈ ఆరోపణలు బీజేపీ వర్గాల్లో తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి.

**డీకే అరుణ తీవ్రంగా స్పందన**మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆమె మాట్లాడుతూ, "దొంగ ఓట్లతో గెలిచే అలవాటు కాంగ్రెస్‌కే ఉంది. ఓటమి ఎదురైనప్పుడే వారికి ఫేక్ ఓట్లు గుర్తుకొస్తాయి. ఒకే సమయంలో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాలు గెలిచాయి. అలాంటప్పుడు దొంగ ఓట్ల వల్ల బీజేపీ మాత్రమే గెలిచిందని ఎలా చెబుతారు?" అంటూ ప్రశ్నించారు.

**కాంగ్రెస్‌పై ఎద్దేవా** డీకే అరుణ కాంగ్రెస్ పార్టీపై ఎద్దేవా చేస్తూ, దొంగ ఓట్లపై మాట్లాడటానికి వారికే హక్కు లేదని పేర్కొన్నారు. గతంలో అటువంటి తంత్రాలు ఎక్కువగా కాంగ్రెస్ పాలనలోనే జరిగాయని గుర్తుచేశారు.

**మహేశ్ గౌడ్‌పై విమర్శలు** అరుణ విమర్శల్లో మహేశ్ గౌడ్ కూడా తప్పించుకోలేకపోయారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్‌ల మధ్య నలిగిపోయిన మహేశ్ గౌడ్ నిరాశతో నిరాధార ఆరోపణలు చేస్తున్నారు" అని ఆమె వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని డీకే అరుణ ఆరోపించారు. "బలహీన వర్గాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిని తొలగించి, మహేశ్ కుమార్ గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేయాలి" అని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం** కాంగ్రెస్ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన డీకే అరుణ, "అధికారం తలకెక్కి మతిభ్రమించి మాట్లాడుతున్నారు. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు" అంటూ మండిపడ్డారు..

## ఫోన్ మాట్లాడుతుందని ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను హత్య చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టిన భర్త

### రాంగ్ నెంబర్ ద్వారా పరిచయం.. ప్రేమించి పెళ్లి చేసుకున్న జంట



**పల్లె వెలుగు దినపత్రిక**నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన శ్రీశైలంకి రాంగ్ నెంబర్ ద్వారా పరిచయమైన మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోటూర్‌కు చెందిన శ్రావణి (27)ఫోన్‌లో మాట్లాడుకుంటూ ప్రేమలో పడి 2014లో పెళ్లి చేసుకున్న ఈ జంట.. వీరికి ఒక బాబు, పాపపెళ్లయిన కొంతకాలానికే భర్త, పిల్లలను వదిలేసి తన అక్క భర్తతో వెళ్లిపోయిన శ్రావణి.. ఏడాది క్రితం మళ్లీ తిరిగి రాగా ఆమెను భార్యగా అంగీకరించిన శ్రీశైలంశ్రావణి ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం, చాటింగ్ చేయడం గమనించి తరచూ గొడవపడ్డ శ్రీశైలం పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో ఆమెను హత్య చేయాలని పథకం వేసిన భర్త

## ఏ కోడూరు సింగిల్ విండో చైర్మన్ గా వైవి సుబ్బారెడ్డి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 25 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలోని వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా వై వి సుబ్బారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఆత్మకూరు మార్కెట్ యార్డ్ లో జరిగిన ఓ కార్యక్రమంలో సుబ్బారెడ్డి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా వెంగల్ రెడ్డి పేటకు చెందిన లక్ష్మి రెడ్డి బి కోడూరు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. సంత జూటూరు లోని వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా సాయిబాబా రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా రామాపురానికి చెందిన సుబ్బ లక్ష్మయ్య బండి ఆత్మకూరు కు చెందిన పేట ఇస్మాయిల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇస్మాయిల్ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సత్కరించారు.ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఈర్నపాడుకు చెందిన పిట్టం రామక్రృషా?రెడ్డి, కాకనూరుకు చెందిన నర్ల రవీంద్రమ్మ, ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన దూదేకుల లక్ష్మీదేవి, నారాయణపురం గ్రామానికి చెందిన జనసేన వీర వనిత గుండ్లపల్లి ఆమ్రాజ్ లు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్లుగా డైరెక్టర్లుగా ఎన్నికైన వారందరినీ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభినందించారు. చైర్మన్లుగా డైరెక్టర్లుగా ఎంపికైన వారు తమ పదవీకాలంలో మంచిగా పని చేసి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా సూచించారు. ఎమ్మెల్యే బుడ్డా తో పాటు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృషా?రెడ్డి, శ్రీశైలం ట్రస్టి బోర్డు మాజీ డైరెక్టర్ చిట్టిబొట్ల భరద్వాజ్ శర్మ, కంచర్ల మనోహర్ చౌదరి, జిసి పాలెం ఉపసర్పంచ్ లింగారెడ్డి, జాకీర్ ఖాన్, అంజాద్ ఖాన్, మధుసూదన్ రెడ్డి,కూడా డైరెక్టర్లను చైర్మన్లను అభినందించారు.

# మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు పాత్రికేయుల సమావేశం..

## అభివృద్ధి విషయంలో బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరారు.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 25, పల్లె వెలుగు** మంచిర్యాల పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసనసభ్యులు ఘాటుగా స్పందించారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు..మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్ కు సరి సమానంగా నిలబెడతానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే లేనటువంటి 400 మెగావాట్ల సబ్ స్టేషన్, మంచిర్యాల 220 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, లక్షెట్టిపేట్ లో,130 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, నస్పూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయని తెలిపారు.అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే నాపై కొందరు నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు. బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు..మంచిర్యాల పట్టణంలో శిథిలా వ్యవస్థలో ఉన్న బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని తెలియజేశారు.మంచిర్యాల జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.. వచ్చే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు, సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.నాకు గత 20 రోజులు అనారోగ్యానికి గురి కావడం జరిగింది. నేను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు , అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 25, పల్లె వెలుగు** ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ... గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు, ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని, మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, భారీ విగ్రహాల వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డాకు బాసటగా అన్నదాతల అండ!

### హద్దులు దాటిన అభిమానం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 25 :** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపేందుకుగాను శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతాపూర్వకంగా నిర్వహించిన రైతు సంబర సభ హద్దులు దాటిపోయింది. రైతులందరూ ఆత్మీయ సభకు ఆత్మకూరుకు తరలిరావా లంటూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చిన మేరకు రైతు సోదరులు వందలాదిగా ట్రాక్టర్లలో తరలివచ్చారు. పెద్ద ఎత్తున నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.బండి ఆత్మకూరు మండలంలోని పార్నపల్లి,ఏ కోడూరు, బి కోడూరు, ఈర? పాడు, కడమల కాలువ, వెంగళ్రెడ్డిపేట, గ్రామాలతో పాటు కాకనూరు,ఎర్రగుంట్ల, సంత జూటూరు, నారాయణపురం, చిన్నదేవులాపురం,సింగవరం, సోమయాజులపల్లి, పరమటూరు,భోజనం, పెద్దదేవలాపురం,గ్రామాల నుండి రైతు సోదరులు ట్రాక్టర్లు వేసుకొని ఆత్మకూరుకు బయలుదేరి వచ్చారు. గ్రామాల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పట్ల రైతులందరూ కృతజ్ఞతా భావాన్ని కనపరిచారు. ఏది ఏమైనా తామంతా బుడ్డా వెంటేనంటూ రైతులు గళం విప్పారు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, కర్నూలు కడప కాల్వ కింద రైతులు రెండు కార్లు పంటలు పండించుకునేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తూ ఉందని, ఇందులో బుడ్డా సహకారం ఎంతైనా ఉందని అన్నదాతలు పేర్కొంటున్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**వెల్దండ ఆగస్టు 25 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి, తదనంతరం సీనియర్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. భారీ ఎత్తున బాణ సంచాలు పేల్చి జన్మదిన వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి . విజితా రెడ్డి, మాజీ ఎంపీపీ .పుట్ట.రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ. వెంకటయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్. జంగిలి నిరంజన్, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జంగిలి.యాదగిరి, మాజీ ఎంపిటిసి శేఖర్, మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, గుద్దటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వెల్దండ ఆగస్టు 25 పల్లె వెలుగు దినపత్రిక** వెల్దండ మండల కేంద్రంలోని బర్కత్ పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అల్లంపల్లి. వసంత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ సంస్థ చైర్మన్ , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రాష్ట్రమిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు రూ,3000. రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్. కేశ మల్ల నరసింహ్మా, గోవుల శ్రీను, గడిగ గోవర్ధన్, దేరంగుల శివ, మొగిలి మహేష్, కోడెల అంజయ్య, కోడెల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలాంటి ఆరోపణలకు చట్టం వర్తించదు: తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ : ఆగస్ట్25 పల్లె వెలుగు దినపత్రిక** సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బహిరంగ ప్రదేశంలో జరిగిన ఘటనలకే %బూజ, ాు% చట్టం వర్తిస్తుందని హైకోర్టు తెలిపింది. ప్రైవేటు సంభాషణలు, వాట్సాప్/మెయిళ్లలో కులదూషణ చేశారన్న ఆరోపణలకు వర్తించదని స్పష్టం చేసింది. మాజీ భార్య, ఆమె తండ్రి గతంలో వాట్సాప్, మెయిల్లో దూషించారని ఓ వ్యక్తి పెట్టిన కేసును హై కోర్ట్ విచారించింది. ప్రత్యక్ష సాక్షులు లేరని, బహిరంగ ప్రదేశంలో దూషించినట్లు ఆధారాలు లేవని కేసును కొట్టివేసింది.

## రామాజి పల్లి మైసమ్మ దేవాలయం స్లాబ్ వేయిస్తం డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి ఆగస్టు25. పల్లె వెలుగుదినపత్రిక** రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం వేల్జాల్ గ్రామ పంచాయతీ శివారు లో ఆదివారం సాయంత్రం జరిగిన రామాజి పల్లి మైసమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి గార్లను వెల్జాల్ మరియు పరి సర గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు భక్తుల కోరిక మేరకు దేవాలయం అభివృద్ధికి కోసం 3,00000-00 రూపాయలతో దేవాలయం స్లాబ్ వేయిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జి శ్రీనివాస్ మూర్తి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ , నాయకులు భక్తులు గ్రామస్తులు, టి.ప్రదీప్ రెడ్డి, వద్దే రాజు, బి.శ్రీను, టి.భాస్కర్, ఎస్. ఈశ్వరయ్య, ఎం. బాలస్వామి, ఏం లింగం, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కల్వకుర్తి డి పి ఎస్ మిలీనియం స్కూల్ చిన్నారుల మట్టి గణపతుల పంపిణీ

**కల్వకుర్తి ఆగస్టు 25 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి పట్టణ పరిధిలో డి పి ఎస్ మిలీనియం స్కూల్ లో విద్యార్థులు చిన్నారులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు డి పిఎస్ మిలీనియం స్కూల్ యాజమాన్యంతో కలిసి పురవీధుల గుండా తిరుగుతూ ప్రతి ఇంటికి మట్టి విగ్రహలను పంపిణీ చేయడం నిర్వహించారు వినాయకుని గురించి కలిగి లాభాలు గురించి వివరించారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాల వల్ల నీరు కలుషితమై నీటిలోని జీవులు ప్రాణాలు కోల్పోతాయని వివరించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు మాట్లాడుతూ డిపిఎస్ మిలీనియం స్కూల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు మేము కూడామట్టి గణపతిని పూజిస్తామని చిన్నారులు తెలిపారు కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు



# కడపలో విస్తృత స్థాయి సమావేశం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 25** కడప నగరంలోని హరిత హోటల్‌లో జరిగిన పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కడప పార్లమెంట్ కమిటీ ప్రతిపాదనల పరిశీలకుడిగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడప పార్లమెంట్ మెయిన్ కమిటీ మరియు అనుబంధ కమిటీ నియామకాలు చేపట్టబడ్డాయి. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ బీదా రవిచంద్ర , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి , కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మ చౌదరి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, కడప జిల్లాకు చెందిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

### ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అమ్మాలి.



**ముద్దనూరు ఆగస్టు 25 పల్లె వెలుగు** ముద్దనూరు మండలం లోని ఎరువుల దుకాణాల్లో ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మరియు సిఐ.కె.దస్తగిరి సంయుక్తంగా కలసి ఆకస్మిక తనికీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఏడీ ఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు యూరియా ను కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని కోరారు.అలాగే యూరియా ను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే అమ్మాలి అని కోరారు.డిబిటి మిషను లో రైతుల వివరాలు ఎంటర్ చేసి యూరియా బస్తాలు రైతులకు ఇవ్వాలి అన్నారు.అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.టెక్నికల్ ఏవో మధు సుధనరెడ్డి మాట్లాడుతూ స్టాక్ వివరాలను పరిశీలించారు.స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలి అన్నారు.ఇన్వాయిస్ లు పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృషా?రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలి అన్నారు.ప్రతి రోజు ఎరువుల అమ్మకాల వివరాలను ఏవో కార్యాలయానికి అందించాలని తెలిపారు.ప్రతి ఒక రైతు ఎరువులు కొన్న తర్వాత నగదు బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు డీలర్లు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు

### ఎవరైనా అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక మండల కేంద్రంలోని ఎరువులు, మరియు పురుగు మందులు విక్రయించే అన్ని దుకాణాలపై మండల రెవెన్యూ అధికారి వెంకటరమణ, మండల వ్యవసాయ అధికారి జీకే. పవన్ కుమార్ , సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్, కానిస్టేబుల్ యు ,నాగశేషులు మరియు ఏం. ప్రభాకర్ కలిసి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్, శ్రీ దుర్గ భవాని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, వెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాలలో ఉన్న యూరియా బస్తాల నిల్వ వివరాలు స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కొంతమంది వ్యాపారులు యూరియాను స్టాక్ నిల్వ ఉంచి, అధిక ధరలకు అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఎవరైనా వ్యాపారులు యూరియాను దాచిపెట్టి, కృత్రిమ కొరత సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతులకు అవసరమైన ఎరు వులు సమయానికి, సరైన ధరకే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్ష ణ చేస్తోంది. రైతులు కూడా మీ యొక్క పంటలకు సిఫారసు చేసిన మోతాదులోని యూరియా వినిగించుకోవాలి. మోతాదుకు మించి యూరియాను వాడరాదు. పంటలకు మోతాదుకు మించి యూరియా వాడటం వలన దుష్ప్రభావాలు ఉంటాయి. ఇప్పుడు అవసరమైన రైతులు మాత్రమే యూరియాను తీసుకోవాలి. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు తరచూ కొనసాగుతాయి.

## నూతన ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభించిన మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ.



**మంచిర్యాల బ్యూరో ఏప్రిల్ 25, పల్లె వెలుగు** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర చౌరస్తా ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఫ్లెక్సీ ప్రింటింగ్ హబ్ ను ప్రారంభించిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ మాట్లాడుతూ.....వారికి వారి కుటుంబ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క ఫ్లెక్సీ ప్రింటింగ్ అనధికాలంలోనే అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.అనంతరం సురేఖమ్మను శాలువాతో సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో వారితో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఆక్స్ ఫర్డ్ స్థాయిలో ఉస్మానియా వర్సిటీ: సీఎం రేవంత్



**హైదరాబాద్ న్యూస్ ( పల్లె వెలుగు )** ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు.ఓయూను ఒక అద్భుతమైన వర్సిటీగా తీర్చిదిద్దడానికి ఇంజనీరింగ్ నిపుణులు, విద్యా శాఖ నిపుణలతో ఒక కమిటీని నియమించి సమగ్రమైన అంచనాలు రూపొందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల ప్రమాణాలను మించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనప్పటికీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కాలగర్భంలో కలవొద్దని, ఈ వర్సిటీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచ ప్రమాణాలతో అద్భుతమైన వర్సిటీగా రూపొందించడానికి ఏం కావాలో అడగాలని కోరుతూ, రాష్ట్ర సాధనలో ముందు భాగంలో నిలబడిన ఈ యూనివర్సిటీని గాలికొదిలేయడం సరికాదన్నారు.యూని వర్సిటీలు ఉద్యోగులను, అధికారులను ఉత్పత్తి చేయడానికి మాత్రమే కాకుండా తెలంగాణ పునర్నిర్మాణానికి అవసరమైన మేధాసంపత్తిని అందిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. వర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలన్నారు. సైద్ధాంతికపరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, పలువురు ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సెలర్లు, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అధునాతన వసతులతో చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాల పునర్నిర్మాణం.

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, చీఫ్ బ్యూరో ఆగస్టు 25 : పల్లె వెలుగు** బద్వేలు మండలం చెన్నంపల్లె మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను అధునాతన వసతులతో పునర్నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బద్వేలు మండలం చెన్నంపల్లె ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులను కోల్పోవడం జరిగిందని అందుకు సంబంధించి.. పరిహారంగా నేషనల్ హైవే వారు అందించిన మొత్తంతో పాటు... పాఠశాలకు సంబందించిన 50 ఎకరాల్లో తరగతి గదుల భవనంతో టాయిలెట్స్, అధుధునాతనంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు.. అంచనా ప్రతిపాదనలు తెలియజేయాలని సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ స్కూలుకు ఉండాల్సిన అన్ని నింబంధనలను తుచా తప్పక పాటిస్తూ అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతం చేయాలన్నారు. మూడు నెలలో పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, ఎస్ఎస్ఏ ఈఈ గురివిరెడ్డి, ఎంపిడివో మల్లీశ్వరి, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనం పెండింగ్ క్లెయిమ్ లను పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంచీఫ్ బ్యూరో ఆగస్టు 25, పల్లె వెలుగు** జిల్లాలో తల్లికి వందనం పెండింగ్ క్లెయిమ్ లను పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారులి. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వాహనాల ఆధార్ సీడింగ్, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హోం, ఈ కేవైసీ, కౌశలం డాష్ బోర్డు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తల్లికి వందనం ఖాతాలో నగదు జమ చేయడానికి ఇబ్బందిగా ఉన్న అంశాల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఐదు నుండి ఏడు సంవత్సరాల మధ్య వయసు కలిగిన మరియు 15 నుండి 18 సంవత్సరాల వయసు మధ్య గలిగిన పిల్లలందరికీ ఆధార్ బయోమెట్రిక్ ను అప్డేట్ చేయాలని సూచించారు. వర్కు ఫ్రొం హోమ్ లో భాగంగా సాంకేతిక విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతను గుర్తించి డేటాను కౌశలం డాష్ బోర్డులో అప్డేట్ చేయాలని సూచించారు. రిజిస్టర్ అయ్యి వాహన పోర్టల్ లో ఉన్న అన్ని రకాల వాహనాలకు ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ ఉన్న ఇ-సర్వీస్ మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయించాలని డిజిటల్ అసిస్టెంట్లకు సూచించారు. వీడియో కానారేన్స్ లో గ్రామ వార్డు సచివాలయాలు అధికారి వై. దోసి రెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగ చార్యులు, సిపిఓ కార్యాలయం స్టాటిస్టికల్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విద్యార్థి సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక.





**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 25,పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలో బహుజన విద్యార్థి సమాఖ్య (టీ. బి. ఎస్. ఎఫ్) నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా పైడిపల్లి సాయికుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్ కే పాష, ప్రధాన కార్యదర్శిగా జాగిరి రాజశేఖర్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ హాజరై వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...... మా మీద ఎంత నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సమస్యలపై ముందుండి అధికారుల దృష్టికి తీసుకుని పోయి విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలియజేశారు.



## వినాయక చవితి నవరాత్రులు మహోత్సవాలకు సర్వసిద్ధం.





**వెంకటాపురం నూగూరు ఆగస్టు 25 ( పల్లె వెలుగు )** వినాయక నవరాత్రి మహోత్సవాలను, ఘనంగా నిర్వహించేందుకు గ్రామ, గ్రామాన ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకొని, రహదారులు, గ్రామ కూడళ్లలో మండపాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ మేరకు ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలంలోని35 పంచాయతీలలో నవరాత్రి మహోత్సవాలకు కమిటీలు వేసు కొని స్వామివారి ఉత్సవాలకు సిద్ధమవుతున్నారు ఈ మేరకు వెంకటాపురం, ఎటునాగారం, చర్ల ఇతర ప్రాంతాల్లో వ్యాపారులు రకరకాల సైజులలో స్వామి వారి విగ్రహాలను విక్రయించేందుకు వారం, 10 రోజుల క్రితమే సిద్ధం చేసి వుంచారు. ఉత్సవ కమిటీలు స్వామి వారి విగ్రహాలను ఎంపిక చేసుకొని,రేటు మాట్లాడుకుని అడ్వాన్స్ లు ఇచ్చి ఇది మా విగ్రహం అని ఒప్పందం చేసుకున్నారు. వినాయక చవితి రోజు బుధవారం డప్పు వాయిద్యాలతో, వాహనాలపై ఊరేగింపుగా విగ్రహాలను తీసుకెళ్ళేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే ప్రభుత్వపరంగా వినాయక మండపాలకు, దుర్గామాత ఉత్సవాలకు ఉచిత విద్యుత్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. అయితే డి.జె సౌండ్,ఇతర ఉత్సవాల భద్రతాపరమైన నిబంధనలనుపోలీస్ శాఖ సూచనలను పాటించాలని, వినాయక ఉత్సవ కమిటీలతో పోలీసులు సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని సమావేశాలు ఏర్పాటు చేశారు. వినాయక ఉత్సవాలు విగ్రహాల కొనుగోలు, నవరాత్రి కమిటీల సమావేశాలు, మండపాల నిర్మాణాల పనులతో సోమవారం నుండే పండగ వాతావరణం గ్రామాల్లో సంతరించుకున్నది. వెంకటాపురం మండల కేంద్రంలో, అనేక దుకాణాలలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కాషాయ రంగు తోరణాలు, స్వామివారి చిత్రంతో జెండాలు, ఇతర పూజా సామాగ్రి ముందుగా నే వ్యాపారులు,విక్రయించేందుకు సిద్ధం చేసి ఉంచారు.

## డీఎస్సీలో వ్యవసాయ కూలీ ఇంటి నుంచి మెరిసిన ఆణిముత్యం

### మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన మద్దెల చంద్రశేఖర్.



**నంద్యాల ఆగస్ట్ 25 పల్లె వెలుగు** నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామానికి చెందిన మద్దెల పుల్లయ్య%--%చిన్న వెంకటమ్మ దంపతుల కుమారుడు మద్దెల చంద్రశేఖర్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ తాను ఎంతో కష్టపడి చదివి డీఎస్సీలో ముచ్చటగా మూడు ఉద్యోగాలు సాధించాడు.కానాల గ్రామానికి చెందిన మద్దెల చంద్రశేఖర్ కుటుంబానికి అండగా నిలబడి అకుంఠిత దీక్షతో కష్టపడితే విజయం వరిస్తుందని కావాల గ్రామానికి చెందిన మద్దెల చంద్ర శేఖర్ తాజాగా విడుదలైన ఏపీ డియస్సీ 2025 ఫలితాలలో ఇతను ఒకేసారి మూడు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలను సాదించి అందరిని ఆశ్చర్య పరిచారు. పేదరికాన్ని జయించి కుటుంబానికి గర్వకారణంగా నిలిచిన చంద్ర శేఖర్ ప్రయాణం ఎంతో స్ఫూర్తి దాయకం.

**మూడు ప్రభుత్వ ఉద్యోగాలు అధ్భుత ర్యాంక్ లు:** చంద్ర శేఖర్ సాధించిన విజయాలు మామూలివి కావు అతను ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్.ఏ. ఇంగ్లీష్‌లో 7వ ర్యాంక్, అలాగే జోన్%--%4 పీజీటీ ఇంగ్లీష్‌లో 18వ ర్యాంక్, టీజీటీ ఇంగ్లీష్‌లో 20వ ర్యాంక్ సాధించి ఒకే డియస్సీ లో మూడు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. ఇది అతని కృషికి, పట్టుదలకు నిదర్శనం. కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల సహకారంతో ఈ విజయాన్ని సాధించానని తెలిపారు.

## ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ల ప్రమాణస్వీకారం

### తిమ్మాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నూలు వెంకటరంగయ్య ప్రమాణస్వీకారం



**మహానంది ఆగస్టు 25 పల్లె వెలుగు ):-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నూలు వెంకటరంగయ్య ప్రమాణస్వీకారం చేశారు.ఆత్మకూరు లోని రైతు సంబరం సభలో ప్రమాణస్వీకారం మహోత్సవం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చైర్మన్ గా వెంకటరంగయ్య,డైరెక్టర్లుగా అల్లినగరంకు చెందిన ఈశ్వరయ్య,తమ్మడపల్లె చెందిన ఎస్.రామ పుల్లయ్య ప్రమాణస్వీకారం చేశారు.మరియు గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్గా ఉమామహేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లుగా సీతారామపురానికి చెందిన వంగల లక్ష్మిరెడ్డి, సంపంగి సుబ్బయ్య ప్రమాణ స్వీకారం చేశారు.ఎమ్మెల్యే నూతన చైర్మన్లు ,డైరెక్టర్లను అభినందించారు.రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి మేమిన్ షబానా,మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి,తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు,బీజేపీ మండల అధ్యక్షుడు కేఈ కిరణ్ కుమార్ గౌడ్,కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## వైద్య రంగంలో కీలక ముందడుగు..

వైద్య రంగంలో రోగ నిర్ధారణను వేగవంతం చేసే దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), మద్రాస్ పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్స్ పనిచేస్తున్నాయో లేదో (యాంటీబయాటిక్ నిరోధకత) కేవలం 3 గంటల్లోనే గుర్తించగల ఒక వినూత్నమైన, చౌకైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణ ద్వారా సరైన సమయంలో రోగులకు సరైన చికిత్స అందించడం సులభతరం కానుంది. ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో యాంటీబయాటిక్ నిరోధకత (ఏఎంఆర్) ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సైతం దీనిని ప్రపంచంలోని టాప్ 10 ఆరోగ్య ముప్పులలో ఒకటిగా పేర్కొంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com